జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :03 సంచిక :334 పేజీలు 8 వెల : 5 శనివారం 23 ఆగష్టు 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక
CELEBRATING 9 Years ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక
ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...
9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా!.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.
వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.
పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....
మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్
తారీఫ్
బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/-
బ్లాక్ & వైట్ పేజి
బ్యాక్ పేజి : 20,000/-
ఇన్నర్ పేజి : 20,000/-
ఫ్రంట్ పేజి : 30,000/-
గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.
ప్రకటనదారులకు విజ్ఞప్తి...



## సాస్కి, పూర్వోదయ పథకం
# తరహాలో నిధులు

న్యూఢిల్లీ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. రాష్ట్రంలో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థికసాయం అందించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. సాస్కి, పూర్వోదయ పథకం తరహాలో రాష్ట్రానికి నిధులు కేటాయించాలని చంద్రబాబు కోరినట్లు- సమాచారం. ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ పనగడియాతోనూ సీఎం సమావేశమయ్యారు. సీఎం చంద్రబాబుతో పాటు- కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు ఉన్నారు. ఎకనమిక్ -టైమ్స్ నిర్వహించే వరల్డ్ లీడర్స్ ఫోరం సదస్సులో సీఎం పాల్గొననున్నారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీలో పర్యటిస్తున్నారు. పలువురు కేంద్రమంత్రులను కలిసి ఏపీ అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై చర్చిస్తున్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు షెడ్యూల్ బిజీ బిజీగా ఉంది. ఈ క్రమంలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు సమావేశం అయ్యారు.ఏపీకి ఆర్థిక సహాయంపై ఈ భేటీ-లో చర్చించారు. రాష్ట్రంలో చేపట్టిన పలు ప్రాజెక్టులకు ఆర్థిక సాయం కోరారు. ఏపీలో అభివృద్ధి కార్యక్రమాలను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం వివరించారు. సాస్కితో పాటు- పూర్వోదయ పథకం తరహాలో కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా ఏపీకి నిధులు కేటాయించాలని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. దాదాపు 50 నిమిషాల పాటు- ఈ సమావేశం కొనసాగింది. ఈ భేటీ-లో ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, తెలుగుదేశం ఎంపీలు పాల్గొన్నారు.



## స్మార్ట్ కార్డుతో రేషన్ పంపిణీ

అక్రమాలకుచెక్ పెట్టేలా చర్యలు

మీడియాతో మంత్రి నాదెండ్ల మనోహర్



## దేశానికి రోల్ మోడల్‌గా నైపుణ్య పోర్టల్

అధికారులతో సమీక్షించిన మంత్రి లోకేశ్

# బిజెపికి బీ టీమ్‌గా వైసిపి ముసుగు తొలగిందన్న షర్మిల



విజయవాడ: బిజెపికి వైసిపి పార్టీ బిటీమ్ అని నిజ నిర్ధారణ జరిగిందని ఎపి పిసిసి అధ్యక్షురాలు షర్మిల తెలిపారుఋ. బిజెపి ముందు వైసిపి ముసుగు మళ్లీ తొలగించిందని అన్నారు. ఈ సందర్భంగా షర్మిల మీడియాతో మాట్లాడుతూ..ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఎన్డియే అభ్యర్థికి మద్దతుతో మరోసారి తేటతెల్లమైందని, రాష్ట్రంలో ప్రతిపక్షం ముసుగులో ఉన్నది కూడా నరేంద్ర మోడీ పక్షమే తేలిందని ఎద్దేవా చేశారు. అవినీతి కేసులకు భయపడి బిజెపికి వైసిపి మళ్లీ దాసోహం అంటోందని మండిపడ్డారు. ఓటు- చోరితో (÷ఎష౹ షర౹÷బిష) రాజ్యాంగం ఖూనీ అయ్యేది వైసిపికి కనిపించడం లేదా? అని విమర్శించారు. ఒక తెలుగు బిడ్డ, న్యాయ నిపుణుడు సుదర్శన్ రెడ్డిని ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా నిలబెడితే మద్దతు ఇవ్వలేరా?, తెలుగు ప్రజలకు చేసిన ద్రోహం కాకపోతే మరేంటో వైసిపి చెప్పాలని షర్మిల నిలదీశారు.



శ్రీరాంసాగర్‌కు కొనసాగుతున్న వరద



## కెసిఆర్ కుటుంబమంతా డ్రామా ఆర్టిస్టులే

కెటిఆర్‌కు రాజకీయంగా మెచ్యూర్టీ లేదు

మీడియా సమావేశంలో జగ్గారెడ్డి విమర్శలు



# కేజ్రీవాల్ జైలులో ఉంటూ ప్రభుత్వాన్ని నడిపారు

రేపు ఎవరైనా ఇలాగే చేస్తే ..ఎలా ?

అందుకే అవినీతి కేసుల్లో సమస్య రాకుండా చట్టం

విపక్షాల అభ్యర్థి సుదర్శన్ రెడ్డి వామపక్షవాది

కేరళ పర్యటనలో హోంమంత్రి అమిత్ షా

కేజీవ్రాల్ సీఎంగా జైలులో ఉంటూనే ప్రభుత్వాన్ని నడిపారని చెప్పారు. జైలులో ఉండి ప్రభుత్వాన్ని నడిపే సీఎం దేశానికి అవసరమా? నైతికత ఎక్కడుంది? కేజీవ్రాల్ లిక్కర్ పాలసీ కుంభకోణం లో జైలుకు వెళ్లి అక్కడ నుంచి ప్రభుత్వాన్ని నడిపారు. ఇలాంటి పరిస్థితుల్లో రాజ్యాంగ సవరణ చేయాల్సిన అవసరం ఉందా.. లేదా?



# బిసి రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలపై చర్చ

25న తెలంగాణ కేబినెట్ భేటీ

కాళేశ్వరం నివేదికపైనా చర్చించే అవకాశం

# కెసిఆర్ పాలనలో యూరియా కొరత లేదు

ముందస్తు ప్రణాళికతో గ్రామాల్లోకి సరఫరా

అసమర్థ పాలనతో ఇప్పుడు అనేక సమస్యలు

ప్రజలకు కూడా కెసిఆర్ పాలనంటే తెలిసింది

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిండెంట్,



హైదరాబాద్: మాజీ సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణలో యూరియా కొరత ఎప్పుడూ రాలేదని, ఇప్పుడు పరిపాలన చేతకాని వారి వల్లనే ఈ దుస్థితి ఏర్పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిండెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఫైర్ అయ్యారు. కేసీఆర్ ముందుచూపు, పాలన అంటే ఏంటో జనాలకు ఇప్పుడు అర్థమైందని.. రైతును అరిగోస పెడుతున్న వారి పతనం ప్రారంభమైందన్నారు. నాడు కేసీఆర్ యూరియా కోసం ముందస్తు ప్రణాళికలు రూపొందించారన్నారు. వ్యవసాయ అధికారుల నుంచి రైల్వే శాఖ వరకు కేసీఆర్ స్వయంగా సమన్వయం చేశారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. చిల్లర రాజకీయాలు చేసే అసమర్థుల వల్లే రైతులకు ఈ కష్టాలు వచ్చాయి. వందేళ్ల విజన్ ఉన్న కేసీఆర్‌కు, బూతులు మాట్లాడే వారికి తేడా ప్రజలకు అర్థమైంది. యూరియా కోసం ప్రత్యేకంగా గూడ్స్ ట్రెయిన్లు, లారీలు ఏర్పాటు- చేయించారు. గ్రామాల్లోనే యూరియా సరఫరా చేసేలా పకడ్బందీగా ఏర్పాట్లు- చేశారు. కేసీఆర్ పాలనలో తెలంగాణలో యూరియా కొరత ఎప్పుడూ రాలేదు. ఇప్పుడు పరిపాలన చేతకాని వారి వల్లనే ఈ దుస్థితి నెలకొంది' అని కేటీఆర్ ఫైర్ అయ్యారు. ఆగస్టు మొదటి వారం నుంచి వర్షాలు కురుస్తుండటంతో రైతులకు యూరియా ఆవశ్యకత ఏర్పడింది. వరి, పత్తి, కందులు, మొక్కజొన్న, మిర్చి, బంతి లాంటి పంటలకు యూరియా వేసే సమయం కాబట్టి రైతులు ఎగబడుతున్నారు. సహకార సంఘాలు, ప్రైవేటు- డీలర్ల వద్దకు పరుగులు తీస్తున్నారు. డిమాండుకు సరిపడా ఎరువులు లేకపోవడంతో.. దుకాణాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారు.కొన్నిచోట్ల రైతులు యూరియా కోసం వారం రోజులుగా పట్టాపాస్ పుస్తకాలు, చెప్పులు వరుసలో పెడుతున్నారు.

ఇంకొందరైతే అక్కడే నిద్రిస్తున్నారని అన్నారు. కేసీఆర్ హయాంలో ఏనాడూ కూడా రైతులు ఎరువుల కోసం రోడ్డెక్కలేదు. ధర్నా చేయలేదు. కానీ కాంగ్రెస్ పాలనలో మాత్రం అన్నదాతలు అరిగోస పడుతున్నారు. ఎరువుల కోసం రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒక్క యూరియా బస్తా కోసం వ్యవసాయ సహకార సంఘాల కార్యాలయాల వద్ద బారులు తీరుతున్నారు. ఈ పరిస్థితులపై కేటీఆర్ స్పందిస్తూ.. కేసీఆర్ పాలనను గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో రైతులకు జరిగిన మేలును వివరించారు. వ్యవసాయ అధికారులతో కేసీఆర్ వరుస సమీక్షలు నిర్వహించే వారు. కేంద్రానికి సీజన్‌కు ముందే లెక్కలతో సహా వినతులు ఇచ్చేవారు.

# పార్లమెంట్‌ను
## అపహాస్యం చేసిన కాంగ్రెస్



సమావేశల్లో చర్చించకుండా కాలయాపన

వెంకయ్య నాయుడు పోటీ చేసినప్పుడు తెలుగు ప్రైడ్ గుర్తుకు రాలేదా

కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ ఎంపి లక్ష్మణ్

హైదరాబాద్:వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు ముగిశాయి. 21 రోజుల వాడివేడిగా సాగిన పార్లమెంట్ సమావేశాలు గురువారంతో ముగిసినట్లు- బీజేపీ ఎంపీ లక్ష్మణ్ తెలిపారు. పార్లమెంట్‌లో కాంగ్రెస్ అలజడి, అల్లర్లు చేస్తూ.. ప్రజాస్వామ్యానికి మచ్చతెచ్చేలా వ్యవహరించిందని ఆరోపించారు. కాంగ్రెస్ ద్వంద నీతి అవలంబించిందని విమర్శించారు. మణిపూర్, ఆపరేషన్ సింధూర్‌పై చర్చ జరగాలని మొదట డిమాండ్ చేసిందని పేర్కొన్నారు. రాజ్యసభలో ఆపరేషన్ సింధూర్ చర్చలో పాల్గొనకుండా తోకముడిచిందని ఆయన ఎద్దేవా చేశారు. పదిహేను బిల్లులు ఉభయ సభల్లో ఆమోదం తెలిపితే ఒక్క చర్చలో కూడా కాంగ్రెస్ పాల్గొనలేదని తెలిపారు. చర్చలో పాల్గొనకుండా కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్‌కి ఎజెండా లేకుండా పోయిందని విమర్శించారు. పార్లమెంట్‌లో లేని చర్చకు ఆరోపణలతో రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. చరిత్మకమైన బిల్లులో కాంగ్రెస్ ఎక్కడ చర్చకు రాలేదని స్పష్టం చేశారు. జైల్లో అవినీతి నేతలు ఉండాలని బిల్లు పెడితే కాంగ్రెస్ నేతలు దాన్ని అడ్డుకొని బిల్లులు చించేశారని చెప్పుకొచ్చారు.

# చిమ్మ చీకట్లో విశ్వనగరం

కాంగ్రెస్ ప్రభుత్వంపై కిషన్ రెడ్డి విమర్శలు



హైదరాబాద్: విద్యుత్ సరఫరా గురించి గొప్పలు చెబుతున్న ప్రభుత్వం వీధి లైట్లు వెలగని నగరం దేశంలో ఏదైనా ఉందంటే అది హైదరాబాదేనని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. చీకటి పడితే వీధిలైట్లు- వెలగక దయనీయమైన పరిస్థితులు నెలకొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం ఎక్కడ ఉందో అక్కడే వెలుగులా అని విమర్శించారు. ప్రభుత్వం రియల్ హైదరాబాద్ వదిలేసి.. రియల్ ఎస్టేట్ హైదరాబాద్ చుట్టూ తిరుగుతోందని ధ్వజమెత్తారు. నాడు కేసీఆర్ విశ్వనగరం అన్నారు.. రేవంత్‌రెడ్డి అంతకన్నా మహా విశ్వనగరం అంటున్నారని ఎద్దేవా చేశారు. చిమ్మ చీకట్లు- అలముకోవడం మహానగరమా? అని ప్రశ్నించారు. మౌలిక వసతుల్లేక నగర ప్రజలు అల్లాడుతున్నారని, ఎక్కడ చూసినా డ్రైనేజీ ఓవర్ ఎ÷-లో అవుతోందన్నారు.

హౌస్ అరెస్టులు చేసేంత భయం ప్రభుత్వానికి ఎందుకని ప్రశ్నించారు. తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిని, పార్టీ నేతలను అరెస్ట్ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు. అరెస్ట్‌లకు భయపడేది లేదని, అన్నింటికీ సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. బేషరతుగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల డిమాండ్లపై చర్చకు రావాలని డిమాండ్ చేశారు.

# 25న తెలంగాణ కేబినేట్ భేటీ

హైదరాబాద్:తెలంగాణ మంత్రివర్గ సమావేశం సచివాలయంలో ఈనెల 25న సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరగనుంది. స్థానిక సంస్థల ఎన్నికలపై కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశముందని సమాచారం. మరో వైపు పంచాయతీ ఎన్నికల కోసం హైకోర్టు విధించిన గడువు సెప్టెంబరు 30తో ముగియనుంది. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, ఎన్నికలపై కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశముంది. శనివారం జరగనున్న టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ- సమావేశంలో కాంగ్రెస్ పార్టీ వ్యూహం ఖరారు కానుంది. రాష్ట్రపతి వద్ద తేలకపోతే పార్టీ పరంగా బీసీలకు 42శాతం సీట్లు- ఇవ్వాలని నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సోమవారం జరగనున్న కేబినెట్ సమావేశంలో పాత రిజర్వేషన్ల ప్రకారం.. ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయం తీసుకొని రాష్ట్ర ఎన్నికల సంఘానికి సమాచాం పంపించే వీలుంది. కాళేశ్వరం కమిషన్ నివేదిక అంశంలో హైకోర్టు




విచారణపై కూడా చర్చించి.. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై కూడా నిర్ణయం తీసునే అవకాశం ఉంది. దీనికోసం ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కాళేశ్వరం నివేదికపై ఎప్పుడు చర్యలు తీసుకుంటారని ఇటీవల హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించగా అసెంబ్లీలో నివేదిక ప్రవేశపెట్టిన అనంతరం చర్యలు తీసుకుంటామని న్యాయస్థానానికి ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. ఈ నేపథ్యంలో కాళేశ్వరం నివేదికను అసెంబ్లీలో ప్రవేశ పెట్టేందుకు ఈ భేటీలో తేదీలను ఖరారు చేయనున్నట్టు-గా తెలుస్తోంది.

## కేజ్రీవాల్ జైలులో ఉంటూ ప్రభుత్వాన్ని నడిపారు

తిరువనంతపురం: తప్పు చేస్తే నేతలను పదవుల నుంచి తొలగించే బిల్లును తీసుకు రావడాన్ని హోంమంత్రి అమిత్ షా సమర్థించారు. అవినీతి తదితర ఆరోపణల్లో జైలుకు వెళ్లిన పదవులు పట్టుకుని వేళ్లాడడం వల్లనే ఈ బిల్లు అవశ్యకత ఏర్పడిందని అన్నారు. కేరళలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో అమిత్‌షా దీనిపై మాట్లాడారు. భారత్ స్వాతంత్యం పొందిన ఈ 75 ఏళ్లలో ఇలాంటి బిల్లు ఎప్పుడూ రాలేదన్నారు. ఈ చట్టం ఎంత అవసరమో తెలుపుతూ.. ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ ప్రస్తావన తీసుకొచ్చారు. కేజ్రీవాల్ సీఎంగా జైలులో ఉంటూనే ప్రభుత్వాన్ని నడిపారని చెప్పారు. జైలులో ఉండి ప్రభుత్వాన్ని నడిపే సీఎం దేశానికి అవసరమా? నైతికత ఎక్కడుంది? కేజ్రీవాల్ లిక్కర్ పాలసీ కుంభకోణం లో జైలుకు వెళ్లి అక్కడ నుంచి ప్రభుత్వాన్ని నడిపారు. ఇలాంటి పరిస్థితుల్లో రాజ్యాంగం సవరణ చేయాల్సిన అవసరం ఉందా.. లేదా? గతంలో ఢిల్లీని భాజపా ప్రభుత్వం పాలించింది. కానీ, ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ రాలేదు. కేజ్రీవాల్ అరెస్టయిన వెంటనే సీఎం పదవికి రాజీనామా చేసి ఉంటే.. ఇప్పుడు ఈ బిల్లు ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉండేది కాదు. ఇలాంటి నిబంధనను రాజ్యాంగం రూపొందించినప్పుడే ఎందుకు పెట్టలేదని ప్రశ్నిస్తున్నారు. భవిష్యత్తులో జైలుకు వెళ్లే వ్యక్తులు ప్రజాప్రతినిధులవుతారని ఆ సమయంలో ఊహించి ఉండకపోవచ్చు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వమైనా, ప్రతిపక్షమైనా నైతిక బాధ్యత తీసుకోవాలని అమిత్ షా అన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు- నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ- పరిశీలనకు పంపారు. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు. కొచ్చిలో శుక్రవారం జరిగిన ఒక కార్యక్రమంలో కేంద్ర మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన తన ప్రసంగంలో కాంగ్రెస్ పార్టీని, ప్రతిపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డిని లక్ష్యంగా చేసుకొని తీవ్ర ఆరోపణలు చేశారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉంటూ సుదర్శన్ రెడ్డి వామపక్ష తీవ్రవాదానికి అనుకూలంగా తీర్పులు ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వామపక్షాల ఒత్తిడితో సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేసిందని అన్నారు. ఆయన అభ్యర్థిగా ఎంపిక చేయడంతో కేరళలో కాంగ్రెస్ విజయానికి మిగిలి ఉన్న అవకాశం కూడా చేజారిపోయిందని విమర్శించారు. వామపక్ష తీవ్రవాదానికి సహాయం చేయడానికి సల్వా జుడుం లాంటి వారికి వ్యతిరేకంగా తీర్పులు ఇచ్చిన వ్యక్తి ప్రతిపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డి అని అన్నారు. ఆ రోజు ఆయన అలాంటి నిర్ణయం తీసుకోకపోతే 2020 నాటికి వామపక్ష తీవ్రవాదం అంతమై ఉండేదని పేర్కొన్నారు. వామపక్షాల ఒత్తిడితోనే కాంగ్రెస్ పార్టీ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డిని ఎంపిక చేసిందని ఆరోపించారు. ఆయన సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్న సమయంలో అనేక ప్రసిద్ధమైన తీర్పులు ఇచ్చారు. వాటిలో సల్వా జుడుం కేసు చాలా ముఖ్యమైనది. 2011లో జస్టిస్ సుదర్శన్ రెడ్డి, జస్టిస్ ఎస్ఎస్ నిజ్జర్లతో కూడిన ధర్మాసనం సల్వా జుడుంను రద్దు చేసింది. సల్వా జుడుం అనేది.. కొంతమంది గిరిజన యువకులు మావోల తిరుగుబాటును ఎదుర్కోవడానికి ఏర్పాటయ్యింది.

## దేశానికి రోల్ మోడల్‌గా నైపుణ్య పోర్టల్

అమరావతి:ఓవైపు సంక్షేమం.. మరోవైపు అభివృద్ధిపై ఫోకస్ పెట్టిన ప్రభుత్వం.. కొత్త ఉద్యోగాలు సృష్టించేందుకు చర్యలు తీసుకుంటుంది.. ఇక, ఉద్యోగ, ఉపాధి కల్పన కోసం యువత, పరిశ్రమలను అనుసంధానించేలా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకురానున్న నైపుణ్యం పోర్టల్ ను దేశానికే రోల్ మోడల్ గా నిలిచేలా తీర్చిదిద్దాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో నైపుణ్య విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి నారా లోకేష్.. ఈ సందర్భంగా నైపుణ్యం పోర్టల్ ను మెరుగ్గా తీర్చిదిద్దేందుకు చేపడుతున్న చర్యలను
అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.. సెప్టెంబర్‌లో నైపుణ్యం పోర్టల్ ప్రారంభానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు..పీఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్‌తో నైపుణ్యం పోర్టల్ ను అనుసంధానించాలని సూచించారు నారా లోకేష్. నైపుణ్యం పోర్టల్ డెమోను ఈ సందర్భంగా మంత్రి లోకేష్ పరిశీలించారు. దేశంలో ఎక్కడా ఇలాంటి పోర్టల్ ను అభివృద్ధి చేయలేదన్నారు లోకేష్.. రాష్ట్రంలోని నైపుణ్య కేంద్రాలతో పాటు- న్యాక్, సీడాప్ ను పోర్టల్ తో అనుసంధానించనున్నట్లు- అధికారులు వివరించారు. ఏడాదికి 50 వేల మంది యువతకు శిక్షణ ఇచ్చేందుకు అవకాశం ఉంటు-ందని తెలిపారు. ఇప్పటికే 36 రంగాలకు సంబంధించి 3 వేలకు పైగా జాబ్ కేటగిరీలను పోర్టల్‌లో ఎన్ రోల్ చేసినట్లు- అధికారులు వివరించారు.. పరిశ్రమ అవసరాలకు తగ్గట్లు-గా యువతను సన్నద్ధం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆదేశించారు. ఇదే సమావేశంలో ఇంటర్ విద్యకు సంబంధించిన పలు అంశాల పై చర్చించారు. దృష్టి లోపం గల విద్యార్థులు ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో చేరేందుకు అనుమతి మంజూరు చేసారు. వారికి మరిన్ని సదుపాయాలు కల్పించాలని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు..

## స్మార్ట్ కార్డుతో రేషన్ పంపిణీ

అమరావతి: టెక్నాలజీ వినియోగంతో పారదర్శకతతో సంక్షేమం అందేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. సుపరిపాలనలో భాగంగా అనేక సంస్కరణలు తీసుకువచ్చామని ఉద్ఘాటించారు. ఈ నెల 25వ తేదీ నుంచి స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ ప్రారంభిస్తామని వెల్లడించారు.శుక్రవారం విజయవాడలో మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు.
ఈనెల 25వ తేదీన 9 జిల్లాల్లో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రారంభిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. వచ్చెనెల 15 తేదీ వరకు నాలుగు విడతల్లో పండుగ వాతావరణంలో స్మార్ట్ కార్డుల పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి పండుగ వాతావరణంలో కార్డుల పంపిణీ ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. 1.45కోట్ల కుటు-ంబాలకు స్మార్ట్ రైస్ కార్డులను ఉచితంగా ఇంటింటికీ వెళ్లి అందజేస్తామని తెలిపారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 6.70లక్షల కార్డుదారులకీ స్మార్ట్ కార్డులు ఇస్తామని వెల్లడించారు. క్యూఆర్ కోడ్‌తో సహా ... పలు సాంకేతిక అంశాలతో స్మార్ట్ కార్డులు తయారు చేశామని పేర్కొన్నారు. మండలాల వారీగా స్మార్ట్ కార్డుల పంపిణీ పూర్తైందని చెప్పుకొచ్చారు. స్మార్ట్ రైస్ కార్డుతో స్వైప్ చేసి సరుకులు పొందవచ్చని సూచించారు. సరుకుల పంపిణీ సమాచారాన్ని ఎప్పటి కప్పుడు కేంద్ర సర్వర్‌కు చేరవేస్తుందని వివరించారు. ప్రస్తుతం వృద్ధులు, వికలాంగులకు 16.70లక్షల మందికి సరుకులను డోర్ డెలివరీ చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. పర్యవేక్షణలో లోపం లేకుండా పకడ్బందీగా కార్డులు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. ఏపీ వారు ఎక్కడినుంచైనా రేషన్ తీసుకోవచ్చని సూచించారు. స్మార్ట్ కార్డుల రాకతో డీలర్ల అక్రమాలకు చెక్ పడుతుందని చెప్పుకొచ్చారు. స్మార్ట్ కార్డులతో పీడీఎస్ బియ్యం పక్కదారి పట్టకుండా సమర్థవంతంగా పర్యవేక్షణ జరుగుతుందని వెల్లడించారు. మార్కెట్ ధరలు పెరిగినప్పుడు తప్పకుండా పౌర సరఫరాల
ద్వారా అదనపు సరుకులు పంపిణీ చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.ఈనెల 25 నుంచి రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ ప్రారంభించనున్నట్లు- నాదెండ్ల మనోహర్ తెలిపారు. తొలిరోజు 9 జిల్లాల్లో పంపిణీ చేస్తామన్నారు. సెప్టెంబర్ 15 వరకు మొత్తం 4 విడతల్లో పండుగ వాతావరణంలో స్మార్ట్ కార్డులను అందిస్తామని వివరించారు. 25న శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఎన్టీఆర్, కృష్ణా, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తాం. ఆ తర్వాత ఈనెల 30, వచ్చే నెల 6, 15వ తేదీల్లో విడతల వారీగా మిగిలిన జిల్లాల్లో అందిస్తాం. ప్రజాప్రతినిధులతో గ్రామాల్లో సమావేశాలు నిర్వహిస్తాం. 1.45 కోట్ల కుటుంబాలకు మహిళల పేరిట తయారు చేసిన స్మార్ట్ రైస్ కార్డుదారులకు ఉచితంగా ఇంటింటికీ వెళ్లి అందజేస్తాం. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 6.70లక్షల మందితో పాటు- చిరునామా మార్పు చేసుకున్నవారికీ ఇస్తాం. రాష్ట్రంలో ఇతర జిల్లాలకు వలస వెళ్లినవారు.. పనులపై ఇతర ప్రాంతాలకు వెళ్లినవారు ఎక్కడి నుంచైనా రేషన్ తీసుకోవచ్చు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే కుటుంబ వివరాలు సహా సరకుల సమాచారాన్ని క్షణాల్లో తెలుసుకోవచ్చని మనోహర్ తెలిపారు.

## కెసిఆర్ కుటుంబమంతా డ్రామా ఆర్టిస్టులే

హైదరాబాద్: కేటీఆర్‌కి రాజకీయంగా మెచ్యూరిటీ రాలేదని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. జగ్గారెడ్డి మరోసారి మండిపడ్డారు. శుక్రవారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. పదేళ్లు మంత్రిగా పని చేసిన కేటీఆర్‌కి రాజకీయంగా మెచ్యూరిటీ- రాలేదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ దీక్ష.. కాంగ్రెస్ పార్టీ చేసిన డిజైన్ అని అభివర్ణించారు. కేసీఆర్ జాక్‌పాట్ కొట్టాడు. కానీ మా వాళ్ళు కొట్ట లేక పోయారన్నారు. అన్నం లేకుండా కేసీఆర్ ఉండగలడా? అంటూ ఈ సందర్భంగా ఆయన సందేహం వ్యక్తం చేశారు. బాధ్యతాయుతంగా మాట్లాడాల్సిన కేటీ-ఆర్ నోరు జారుతున్నాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమయంలో కేటీఆర్ అమ్మమ్మ, తాతయ్య ఉండి ఉంటే.. అతడి చెంపపై కొట్టేవారన్నారు. కేసీఆర్ కుటుంబమంతా డ్రామా ఆర్టిస్టులని ఎద్దేవా చేశారు. తన ప్రశ్నలకు సమాధానం చెప్పే పరిజ్ఞానం కేటీ-ఆర్‌కి ఉందా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కుటు-ంబానికి క్యారెక్టర్ లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇవ్వక పోతే మీరెవరో ప్రజలకు కూడా తెలియక పోయేదని వ్యంగ్యంగా అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు నీకు చిల్లర పార్టీ అయిందా? అంటూ కేటీ-ఆర్‌పై నిప్పులు చెరిగారు. నీ కుటు-ంబమంతా.. సోనియా గాంధీ ఇంటికి వెళ్లినప్పుడు చిల్లర పార్టీ అనిపించ లేదా? అంటూ కేటీఆర్‌కు ఈ సందర్భంగా జగ్గారెడ్డి చురకలం
టించారు. కేసీఆర్ కుటుంబం.. రాజకీయంగా వెలుగుతుందంటే అందుకు కారణం కాంగ్రెస్ పార్టీనే అని ఆయన వివరించారు. కాంగ్రెస్ వల్లే తెలంగాణ వచ్చిందని కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించిన విషయాన్నికేటీ-ఆర్ అప్పుడే మర్చిపోయాడా? అంటూ ప్రశ్నించారు. కేసీఆర్ రాజకీయ పాఠాలు నేర్చుకున్నది కాంగ్రెస్ పార్టీ నుంచే కదా అని ఆయన వివరించారు. కాంగ్రెస్ థర్డ్ క్లాస్ అయితే మీ నాన్న కేసీఆర్ కూడా థర్డ్ క్లాస్ అయినట్టేనంటూ కేటీ-ఆర్ తెలియజేశారు.

## ఉమ్మడి జిల్లా అభివృద్ధికి 1200కోట్లు విడుదల

**మంత్రి సీతక్క చొరవతో నిధులు మంజూరు**

వరంగల్: ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి పనుల కోసం తెలంగాణ ప్రభుత్వం భారీగా నిధులు విడుదల చేసింది. పంచాయతీ రాజ్ శాఖ నుంచి ఉమ్మడి వరంగల్ జిల్లాకు నిధులు విడుదల అయ్యాయి. మంత్రి సీతక్క చొరవతో పంచాయతీరాజ్ శాఖకు రూ.1200 కోట్లు- నిధులు విడుదలయ్యాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పంచాయతీరాజ్ శాఖ ఇంటిగ్రేటెడ్ భవనాలు, అదేవిధంగా ఎంపీపీ భవనాలకు నిధులు మంజూరయ్యాయి.మరోవైపు.. మహబూబాబాద్ జిల్లాలోని గంగారం, కొత్తగూడ మండలాల్లో మంత్రి సీతక్క పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యం పథకాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఉద్ఘాటించారు మంత్రి సీతక్క.పేద, బడుగు,
బలహీన వర్గాల అభ్యున్నతికి ఇందిరమ్మ ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడించారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని స్పష్టం చేశారు. గృహజ్యోతి పథకం కింద రూ.500లకే సబ్సిడీ గ్యాస్ పంపిణీ చేస్తున్నామని వివరించారు. ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆదరించాలని మంత్రి సీతక్క కోరారు.

## బిజెపి అధ్యక్షుడు రామ్ అరెస్ట్ దుర్మార్గం

హైదరాబాద్: భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అరెస్టును కేంద్ర మంత్రి బండి సంజయ్ ఖండించారు. చేవెళ్లలో పార్టీ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తుంటే ఎందుకు అరెస్టు చేశారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా భారత రాష్ట్ర సమితి బాటలోనే నడుస్తోందని మండిపడ్డారు. అరెస్టులతో వైఫల్యాలు కప్పిపుచ్చుకోవాలని ప్రభుత్వం యత్నిస్తోందని విమర్శించారు. తక్షణమే రామచందర్‌రావు, కార్యకర్తలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. భాజపా నాయకులను అక్రమంగా అరెస్టు చేశారని ఆ పార్టీ ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. అరెస్టు చేసిన నాయకులు, కార్యకర్తలను విడుదల చేయాలన్నారు. చేయాల్సింది అరెస్టులు కాదు.. సమస్యల పరిష్కారమని చెప్పారు. నిరంకుశ విధానాలు మానకపోతే ప్రజాక్షేత్రంలో మట్టి కరిపించడం ఖాయమన్నారు.జీహెచ్‌ఎంసీలో సమస్యల పరిష్కారం కోరుతూ భాజపా శుక్రవారం సచివాలయం ముట్టడికి పిలుపునిచ్చింది. దీంతో పలువురు నేతలను పోలీసులు అరెస్టు చేశారు. మొయినాబాద్ వద్ద ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావును హైదరాబాద్‌కు వస్తుండగా అరెస్టు చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నట్లు- కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. చేవెళ్లలో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళ్తున్న ఆయన్ని ఎందుకు అరెస్ట్ చేశారని ఈ సందర్భంగా పోలీసులను ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం గత బీఆర్ఎస్ బాటలోనే పయనిస్తుందని మండిపడ్డారు. బీజేపీ కార్యకర్తల అరెస్టులతో తమ వైఫల్యాలను కప్పి పుచ్చుకోవాలనుకుంటుందంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన నిప్పులు చెరిగారు. అయినా బీజేపీ అంటే అంత భయమెందుకు అని రేవంత్ ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పద్దతిలో నిరసన చేస్తున్న బీజేపీ కార్యకర్తలను అరెస్ట్ చేయడం సిగ్గుచేటు- అని అభివర్ణించారు. తక్షణమే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే అరెస్టయిన బీజేపీ కార్యకర్తలందరినీ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి సూచించారు. లేని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

## సిపిఐ కార్యదర్శిగా కూనంనేని

హైదరాబాద్: సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మరోసారి ఎన్నికయ్యారు. గాజులరామారంలో జరిగిన సీపీఐ 4వ రాష్ట్ర మహాసభల్లో ఆయన పేరును పార్టీ సీనియర్ నేత పల్లా వెంకట్‌రెడ్డి ప్రతిపాదించగా.. మరో నేత శంకర్ బలపరిచారు. కూనంనేని వరుసగా రెండోసారి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. మూడేళ్లపాటు- ఆయన పదవిలో
కొనసాగనున్నారు. కొత్తగూడెం పట్టణానికి చెందిన సాంబశివరావు పార్టీలో సాధారణ కార్యకర్తగా ప్రస్థానం ప్రారంభించారు. విశాలాంధ్ర పత్రికలో జర్నలిస్టుగానూ పనిచేశారు. 1984లో కొత్తగూడెం పట్టణ సీపీఐ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 1987లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరిగిన కొత్తగూడెం మండల పరిషత్ ఎన్నికల్లో ఘన విజయం సాధించి మండలాధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టారు. 2005లో ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్టీ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 1999, 2004 ఎన్నికల్లో సుజాతనగర్ శాసనసభ నియోజకవర్గం నుంచి పోటీ- చేసి ఓటమిపాలయ్యారు. 2009లో కొత్తగూడెం నుంచి పోటీ- చేసి.. అప్పటి మంత్రి వనమా వెంకటేశ్వరరావును ఓడించి శాసనసభలో అడుగుపెట్టారు. తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను గుర్తించి ఖమ్మం జిల్లాలో 450 కి.మీ. పాదయాత్ర నిర్వహించారు. 2023 ఎన్నికల్లో కొత్తగూడెం నుంచి ఎమ్మెల్యేగా ఆయన విజయం సాధించారు.

## అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదు

పాట్నా: అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదని, దీనిని సమర్థించే నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారని ప్రధాని మోడీ అన్నారు. 50 గంటలు జైలు శిక్ష అనుభవిస్తే ఒక ప్రభుత్వ ఉద్యోగి తన ఉద్యోగాన్ని కోల్పోతున్నప్పుడు.. జైలు శిక్ష అనుభవించిన ఒక ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి తమ స్థానం నుంచి దిగిపోకుండా ఎలా ఉంటారని మోదీ ప్రశ్నించారు. తప్పు చేస్తే సీఎం, ప్రధానినైనా తొలగించే బిల్లును విపక్షాలు వ్యతిరేకిస్తుండటంపై ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలు ఉంటే జైల్లో.. లేకపోతే బెయిల్‌పై ఉన్నారని ఎద్దేవా చేశారు. అందుకే అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ప్రవేశపెడుతున్న బిల్లును వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. బిహార్‌లోని గయాజీలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. కొంతకాలం క్రితం కొందరు నేతలు జైళ్ల నుంచి ఫైళ్లపై సంతకాలు చేయడం, ప్రభుత్వ ఆదేశాలు ఇవ్వడం మనం చూశాం. అవినీతికి పాల్పడే నేతలే పరిపాలన చేస్తే.. ఇక దేశంలో అవినీతిని ఎలా తొలగించగలుగుతాం అని మోదీ ప్రశ్నించారు. ఇకపై క్రిమినల్ నేతలకు అటువంటి అవకాశం ఇవ్వబోమని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువస్తున్న చట్టానికి ఎవరూ అతీతులు కారని.. ప్రధాని కూడా దీని పరిధిలోకి వస్తారని పేర్కొన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ- పరిశీలనకు పంపారు. తీవ్ర నేరారోపణకు గురై అరెస్టయినప్పుడు కేంద్ర మంత్రిని, రాష్ట్ర లేదా కేంద్రపాలిత ప్రాంత ముఖ్యమంత్రిని, రాష్ట్ర మంత్రిని పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు అనుమతిస్తుంది. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు.

## శ్రీరాంసాగర్‌కు కొనసాగుతున్న వరద



నిజామాబాద్: జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో 16 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. పూర్తి నీటి నిల్వ సామర్థం 80.5 టీ-ఎంసీలు కాగా.. ప్రస్తుతం 79.65 టీ-ఎంసీలుగా నమోదైంది. ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 80 వేల క్యూసెక్కులు, ఔట్‌ఎ÷-లో 78,812 క్యూసెక్కులుగా ఉంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు 16 గేట్ల ద్వారా 49,280 క్యూసెక్కులు, కాకతీయ కాలువ ద్వారా 6,500 క్యూసెక్కులు, ఎస్కేప్ గేట్ల ద్వారా 1,500 క్యూసెక్కులు, ఇందిరమ్మ వరద కాలువ ద్వారా 20 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు కాగా.. ప్రస్తుతం 1090.8 అడుగులకు చేరుకుంది.

## యూరియా కొరత పేరిట చెప్పల రాజకీయం

సిద్దిపేట: ఆపరేషన్ సిందూర్ వల్ల యూరియా రావడం ఆలస్యమైందని బీజేపీ సీనియర్ నేత, మెదక్ ఎంపీ ఎం. రఘునందన్ రావు వెల్లడించారు. శుక్రవారం సిద్దిపేటలో ఎంపీ రఘునందన్ రావు మీడియాతో మాట్లాడుతూ.. కొంత మంది కావాలని యూరియా కొరత పేరిట చెప్పులను లైన్‌లో పెట్టించి మరీ రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాను వారం రోజుల్లో తెలంగాణకు తీసుకు వస్తామని ఆయన హామీ ఇచ్చారు. రైతులకు యూరియా ఇచ్చేది బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కాదని కేంద్ర ప్రభుత్వం మాత్రమే అని ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు గుర్తు చేశారు. రైతులందరికి సరిపడే యూరియాను వారం రోజుల్లో అందిస్తామన్నారు. కొంత మంది యూరియాను కృత్రిమ కొరత సృష్టిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు ఆయన ఆదేశించారు. రాజకీయ నాయకుల తప్పుడు ఆరోపణలను నమ్మవద్దని.. అలాగే ఆందోళన చెంద వద్దంటూ రైతులకు సూచించారు. ఇక ఫ్లెక్సీల కోసం దిగజారి రాజకీయం తాము చేయమని స్పష్టం చేశారు. ఇలాంటి తప్పుడు పనులు చేసే వారికి వచ్చే ఎన్నికల్లో డిపాజిట్ సైతం రాదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు జోస్యం చెప్పారు. రాష్ట్రాల మధ్య వివక్ష చూపుతున్నారంటూ ప్రధాని మోదీపై కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. రాష్ట్రాల్లో ఎవరు అధికారంలో ఉన్నా కేంద్ర ప్రభుత్వం సమ దృష్టితో.. సమన్యాయం చేస్తుందని తెలిపారు. ఒక్కొక్క గ్రామ పంచాయతీ భవనానికి రూ. 20 లక్షలు, అంగన్వాడీ కేంద్రానికి రూ. 10 లక్షలు నిధులను కేంద్రం విడుదల చేస్తుందని చెప్పారు. సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్, దుబ్బాక, సిద్దిపేట నియోజక వర్గాల్లో 26 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 2. 8 కోట్లు- కేటాయించారని వివరించారు. కాంగ్రెస్ నాయకులు పనుల జాతర పేరిట కొబ్బరి కాయలు కొడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. కేంద్రం ఇచ్చే నిధులను వారు ఎలా ఖర్చు చేస్తారని ప్రశ్నించారు. వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. మెదక్ జిల్లాలోని 27 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 2. 10 కోటలు నిధులు మంజూరు చేశామని వివరించారు. మెదక్ లోక్ సభ నియోజకవర్గ పరిధిలో 56 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 4. 6 కోట్ల నిధులు కేంద్రం విడుదల చేసిందని గుర్తు చేశారు. పనుల జాతర పేరిట రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించే పనుల్లో 75 శాతం నిధులు కేంద్రం ఇచ్చిందని.. మిగిలిన 25 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు.

## వీధికుక్కల బెడదపై సుప్రీం కీలక ఆదేశాలు

న్యూఢిల్లీ: వీధి కుక్కల బెడదకు సంబంధించి సుప్రీంకోర్టు శుక్రవారం కీలక ఆదేశాలు వెలువరించింది. వీధులు లేదా బహిరంగ ప్రదేశాల్లో వీటికి ఆహారం అందించడం చట్టవిరుద్ధమని స్పష్టం చేసింది. వీధి కుక్కలకు నిర్దేశిత ప్రాంతాల్లోనే ఆహారం అందించాలని, ఇందుకోసం అధికారులు ప్రతి వార్డులో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయాలని పేర్కొంది. ఆ ప్రాంతాల్లో మాత్రమే ఆహారం అందించాలని సూచిస్తూ నోటీసు బోర్డులు ఏర్పాటు-చేయాలని వెల్లడించింది. దీనిని ధిక్కరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించింది. వీధి కుక్కల బెడదను తగ్గించే క్రమంలో సుప్రీం ఈ ఆదేశాలు ఇచ్చింది.
ఎట్టి పరిస్థితుల్లోనూ వీధుల్లో కుక్కలకు ఆహారం ఇవ్వకూడదని, ఈ ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. నియంత్రణ లేకుండా ఆహారం ఇవ్వడం వల్ల అవాంఛనీయ ఘటనలు చోటు-చేసుకుంటున్నాయని వచ్చిన నివేదికలను పరిగణనలోకి తీసుకొని ఈ ఆదేశాలు జారీచేస్తున్నట్లు- చెప్పింది. సామాన్య పౌరులు వీధుల్లో నడిచేటప్పుడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇటు-వంటి పద్ధతికి స్వస్తి పలకాలని అభిప్రాయపడింది.ఢిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతం నుంచి వీధి కుక్కలన్నింటినీ తరలించాలంటూ ఆగస్టు 11న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. వీటి దాడులు పెరిగిపోవడంపై ఆందోళన వ్యక్తంచేసిన ద్విసభ్య ధర్మాసనం ఢిల్లీలో అవి ఎక్కడా కనిపించ డానికి వీల్లేదని, వీటిని షెల్టర్లకు తరలించాలని తీర్పు చెప్పింది. ఈ ఆదేశాలపై తీవ్ర అభ్యంతరాలు, నిరసనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్.వి. అంజరియాతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారించింది. ఈసందర్భంగా రేబిస్ లక్షణాలు
లేదా విపరీత ప్రవర్తన కలిగిన కుక్కలు మినహా ఇప్పటివరకు షెల్టర్లకు తరలించిన వాటిని విడుదల చేయాలని ఆదేశించింది. వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ చేసిన తర్వాత వాటిని ఎక్కడ నుంచి తీసుకొచ్చారో అక్కడే విడిచిపెట్టాలని పేర్కొంది. ఇందుకు సంబంధించి ఆగస్టు 11న ఇచ్చిన తీర్పును సవరించిన న్యాయస్థానం.. తదుపరి విచారణ ఎనిమిది వారాలకు వాయిదా వేసింది.

# టూరిజం కింద తెలుగు గంగ ప్రాజెక్టు దగ్గర అభివృద్ధి చేస్తాం...

**ఎమ్మెల్యేతో కలిసి కలెక్టర్ పరిశీలన**

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



టూరిజం కింద తెలుగు గంగ ప్రాజెక్టులో అంతర్భాగమైన ఎస్ వి బి రిజర్వాయర్ దగ్గర అన్ని విధాల అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో శుక్రవారం మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ తో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ ప్రాజెక్టు మొత్తం కలియ తిరుగుతూ పరిశీలన జరిపారు. రిజర్వాయర్ మెయిన్ డ్యాం కట్టపైన మొత్తం తారు రోడ్డు వేయాలని అలాగే ప్రాజెక్ట్ గెస్ట్ హౌస్ దగ్గర పాడైపోయిన ప్రాంతాన్ని గ్రీనరీ తో మళ్ళీ ఏర్పాటు చేయాలని అలాగే కట్ట కింద శివరామకృష్ణయ్య పార్కును పునరుద్ధరించాలని వాటికి సంబంధించి ఏ మాత్రం నిధులు కావాలని డి పి ఆర్ తయారు చేయాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ ఆదేశించారు. అలాగే ప్రాజెక్టులో గతంలో టూరిజం కింద బోటింగ్ షికారు ఉండేదని దానిని ఎందుకు నిలుపుదల చేశారని కలెక్టర్ సంబంధిత టూరిజం శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు కొన్ని కారణాలవల్ల అప్పట్లో నిలుపుదల చేసినట్లు కలెక్టర్ దృష్టికి ఆ శాఖ అధికారులు తెచ్చారు దీంతో కలెక్టర్ టూరిజం శాఖ అధికారులతో ముచ్చటిస్తూ బ్రహ్మంగారి మఠం నికి రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా పురుగు రాష్ట్రాలైన తెలంగాణ కర్ణాటక తమిళనాడు తదితర ప్రాంతాల నుంచి కూడా పెద్ద ఎత్తున భక్తాదులు వస్తుంటారని స్వామి దర్శనానంతరం భక్తులందరూ కూడా బ్రహ్మం సాగర్ ను తిలకించేందుకు కోసం ఇక్కడికి ఎక్కువగా వస్తుంటారని అలాంటప్పుడు ఇక్కడ షికార్ బోట్లు పెట్టడం వల్ల వచ్చిన భక్తులు తమకున్న విడిది సమయంలో ప్రాజెక్టులో షికార్ బోటు చేసి వారు ఆనందపడుతుంటారని కాబట్టి షికారు బోట్లకు కావలసిన అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని సంబంధిత టూరిజం శాఖ అధికారులు కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ గారు ఆదేశించారు. త్వరలోనే షికారు గోట్లను భక్తుల కోసం ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. అదేవిధంగా బ్రహ్మం సాగర్ ప్రాజెక్టు నుండి బ్రహ్మంగారిమఠం నాలుగు రోడ్ల కూడలి వరకు డబుల్ లైన్ రోడ్డుకు, బ్రహ్మంగారి మఠం నుండి మల్లేపల్లి ప్రధాన రోడ్డు వరకు డబుల్ లైన్ రోడ్డు కోసం, అలాగే మటన్ నుండి బద్వేల్ రోడ్డు నందిపల్లి వరకు డబల్ లైన్ రోడ్డు లకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తయారుచేసిన ప్రతిపాదనలను తక్షణమే తనకు పంపించాలని ఆర్ అండ్ బి శాఖ అధికారులను కలెక్టర్ డాక్టర్ ఆదేశించినట్లు తెలుస్తోంది. అలాగే పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠం దేవాలయ పరిసరాలతో పాటు మటన్ ఐదు రోడ్ల కూడలి నుండి ఇటు ప్రాజెక్టు వరకు అటు పోలేరమ్మ దేవాలయం వరకు ఇటు మల్లెపల్లి రోడ్డు లోని నరసన్న పల్లె వరకు రోడ్ల వెంబడి లైటింగ్ సిస్టం కూడా ఎస్టిమేషన్లు తయారు చేయాలని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు ఆదేశించినట్లు కూడా తెలుస్తోంది. అంతకుముందు మండలంలోని చౌదరి వారి పల్లె సచివాలయాన్ని సందర్శించి అక్కడ ఏ విధమైనటువంటి పనులు జరుగుతున్నాయని అక్కడికి వచ్చేసిన ప్రజలను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు అనంతరం చౌదరి వారి పల్లె నుండి అంగంపల్లి వరకు వెళ్లే రహదారిని పరిశీలించి ఆ రోడ్డును కూడా రెండు లైన్ల రోడ్డుగా మార్చేందుకు కావలసిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత ఆర్ అండ్ బి శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజలు అనేక రకాలైన సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందించి ఖచ్చితంగా మీ పనులు అన్నింటిని అతి త్వరలో పూర్తి చేయిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు తెలిసింది. అటు తరువాత బ్రహ్మం సాగర్ కు వచ్చిన కలెక్టర్ , మైదుకూరు శాసనసభ్యులు ఇద్దరూ కలిసి సుమారు గంటసేపు కలియ తిరుగుతూ అధికారులు తయారు చేసిన డి పి ఆర్ ను పరిశీలన చేశారు. వాటన్నిటికీ కావలసిన అన్ని రకాల అనుమతులను తాను మంజూరు చేస్తానని తక్షణమే ఆయా పనులకు సంబంధించిన ప్రతిపాదనలు డిపిఆర్ తో సహా తన ముందు ఉంచాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్ తో పాటు భీమటం తహసిల్దార్ కృష్ణ కుమార్ ఇతర అన్ని శాఖల అధికారులు స్థానిక ఎస్సై శివప్రసాద్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి ,తెలుగుదేశం నాయకులు ఎస్సార్ శ్రీనివాస రెడ్డి ,ముదుమాల పోలిరెడ్డి ,సొసైటీ చైర్మన్ సాంబశివారెడ్డి, పూజా శివయ్య ,మండల ఉపాధ్యక్షుడు నరసింహ గౌడ్, పల్లె సుధాకర్ యాదవ్, మల్లేపల్లి సర్పంచ్ భర్త నారాయణ ఇతర నాయకులు ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలలో ప్రతిభ చాటిన సాధన విద్యానికేతన్ విద్యార్థులు

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



జిల్లా స్థాయిలో జరిగినటువంటి రోప్ స్కిప్పింగ్ పోటీలలో స్థానిక సాధన విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు.శనివారం రోజున కర్నూలు నందు జరిగిన పోటీలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి ఈ నెలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు .అండర్ -10 విభాగంలో తుగ్గలి గ్రామానికి చెందిన చరణ్ విరాజ్,మదనంతపురం గ్రామానికి చెందిన ఏడవ తరగతి చదువుతున్న అరవింద్ అండర్ 14 విభాగానికి సెలెక్ట్ కావడం జరిగింది.అదే గ్రామానికి చెందిన అండర్ 12 విభాగంలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థిని ఐశ్వర్య, నాలుగో తరగతి చదువుతున్నటువంటి విద్యార్థిని రాశి సెలెక్ట్ అయినట్లు సాధన విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ దండు భాస్కర్ యాదవ్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా పాఠశాలలోని పదిమంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు వెళ్లి అందులో నలుగురు విద్యార్థులు ఎంపిక కావడం చాలా ఆనందించదగ్గ విషయమని,ఈ నెలాఖరులో జరగబోయే రాష్ట్రస్థాయిలో కూడా ఉత్తమ ప్రదర్శన కనబరిచి జాతీయ స్థాయికి సెలెక్ట్ కావాలని క్రీడాకారులను అభినందించారు.ఈ సందర్భంగా సాధన స్కూల్ బోధన అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎరువులను పంపిణీ చేసిన కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



వైఎస్ఆర్ జిల్లా, బ్రహ్మంగారి మఠం మండల పర్యటనలో భాగంగా శుక్రవారం... టీ. చౌదరివారి పల్లె గ్రామ సచివాలయ పరిధిలోని రైతు సేవా కేంద్రాన్ని పరిశీలించి, రైతులకు యూరియా ఎరువుల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి ప్రారంభించారు.ప్రభుత్వం సరఫరా చేస్తున్న యూరియా ఎరువుల పంపిణీ ఎలా జరుగుతోందని, వ్యవసాయ అధికారులు, రైతులతో జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. జిల్లాలో యూరియా కు ఎలాంటి కొరత లేదని, ప్రభుత్వం సరఫరా చేసే యూరియాను 50% రైతు సేవా కేంద్రాల ద్వారా, 50% డీలర్ల ద్వారా పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఖరీఫ్ సీజన్ లో విడతల వారీగా.. రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారమే సరఫరా చేయడం జరుగుతోందని, ఒక్కో ఎకరాకు ఒక్కో బస్తా లెక్కన పంపిణీ చేస్తున్నట్లు, రైతులందరికీ కవర్ అయ్యేలా పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.పోరుమామిళ్ళ, బద్వేలు ప్రాంతాల్లోని ప్రధాన ఎం.ఐ. ట్యాంకులను పూర్తిగా నింపి ఆయకట్టు భూములకు సాగునీరు అందిస్తున్నామని, డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ నిర్మాణాలు చేపట్టాల్సిన అవసరం ఉందని, కాలువల మరమ్మతులు కూడా చేపట్టాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ కు వివరించిన ఇరిగేషన్ అధికారులు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట పాల్గొన్న.. బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రా నాయక్, మండల తహసీల్దార్ కార్తీక్, సంబంధిత వ్యవసాయ, రెవెన్యూ, అధికారులు తదితరులు.

# శ్రీశైలంలో సామూహిక వరలక్ష్మీ వ్రతములు

**ధర్మప్రచారంలో భాగంగా ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలు**

**సామూహిక వరలక్ష్మీవ్రతంలో ప్రత్యేకంగా చెంచు గిరిజనులకు అవకాశం. వ్రతంలో పాల్గొన్న 650 మంది చెంచు గిరిజనులు**

**సామూహిక వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మొత్తం 1600 మందికి పైగా భక్తులు**

**వ్రతములో పాల్గొన్న వారందరికీ చీర, రవికవస్త్రం అందజేత**

**వ్రతాన్ని జరిపించుకున్న వారందరికీ శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం మరియు అన్న ప్రసాదాల ఏర్పాట్లు**





**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం**

ధార్మిక కార్యక్రమాల నిర్వహణలో భాగంగా దేవస్థానం శ్రావణ అయిదవ శుక్రవారమైన ఈ రోజు ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించింది.గత శ్రావణ మూడవ శుక్రవారం రోజున కూడా ఈ సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించబడ్డాయి.ఆలయ ఉత్తరద్వారం ఎదురుగా ఉన్న చంద్రవతి కల్యాణమండపంలో ఈ వ్రతాలను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ రోజు జరిపించబడిన ఈ సామూహిక వరలక్ష్మీ వ్రతాలకు చెంచు గిరిజన భక్తులను ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగింది. నంద్యాల, ప్రకాశం, పల్నాడు జిల్లాలోని పలు చెంచుగూడాలకు చెందిన 650 మంది చెంచు భక్తులు ఈ వ్రతాన్ని జరిపించుకున్నారు. అదేవిధంగా దాదాపు 950 పైగా ఇతరులు కూడా ఈ వ్రతాన్ని నిర్వహించుకోవడం జరిగింది.ఈ సామూహిక వ్రతనిర్వహణలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, డిప్యూటీ కార్యనిర్వహణాధికారి ఆర్. రమణమ్మ, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఎం. హరిదాసు, ప్రజాసంబంధాల అధికారి టి. శ్రీనివాసరావు, పలువురు పర్యవేక్షకులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.అలాగే స్థానిక ఐ.టి.డి.ఏ ప్రాజెక్టు అధికారి కె. వెంకట శివప్రసాద్, ఐ.టి.డి.ఏ. అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ కె.పి. నాయక్, పలువురు ఐ.టి.డి.ఏ. సిబ్బంది కూడా ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. కాగా ఈ సామూహిక ఉచిత వ్రతాలలో మొత్తం 1600 మందికిపైగా భక్తులు వరలక్ష్మీ వ్రతాన్ని జరిపించుకున్నారు.కాగా నంద్యాల, ప్రకాశం, పల్నాడు జిల్లాలలోని దాదాపు 90 గూడెముల నుంచి సుమారు 650 మంది చెంచు భక్తులు ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.వ్రతాలకు కావలసిన పూజాద్రవ్యాలనన్నంటినీ దేవస్థానమే సమకూర్చింది. వ్రతకార్యక్రమంలో పాల్గొనే ప్రతీ ముత్తైదువల కోసం వేరు వేరుగా కలశాలను నెలకొల్పి శాస్త్రోక్తంగా ఈ వ్రతం జరిపించబడింది.సంప్రదాయబద్ధంగా జరిగిన ఈ వ్రతంలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజ నిర్వహించబడింది. తరువాత వేదికపై వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.అనంతరం వరలక్ష్మీవ్రతంలో భాగంగా భక్తులందరిచేత విడివిడిగా కలశస్థాపన చేయించి వరలక్ష్మీదేవివారిని సమంత్రకంగా ఆవాహన చేయడం జరిగింది. తరువాత శ్రీసూక్తవిధానంలో వ్రతకల్పపూర్వకంగా వరలక్ష్మీదేవివారికి షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి. అనంతరం ఆలయ అర్చకులు వ్రతకథను పఠించి వ్రతమహిమావిశేషాలను భక్తులకు తెలియజేశారు. చివరగా నీరాజన మంత్రపుష్పాలను జరిపి వ్రతసమాప్తి చేయబడింది.వ్రతాన్ని జరిపించుకున్న వారందరికీ, చీర, రవికవస్త్రం, పూలు, గాజులు, కంకణాలు, వృక్షప్రసాదంగా తులసి, ఉసిరి మొక్కలు, పుస్తక ప్రసాదంగా శ్రీశైలప్రభ మాసపత్రిక, మూడు రకాల ప్రసాదాలు అందజేయబడ్డాయి.వ్రతానంతరం భక్తులందరికీ ప్రత్యేక క్యూలైన్ ద్వారా స్వామిఅమ్మవార్లదర్శనం కల్పించబడింది. దర్శనానంతరం దేవస్థానం అన్నపూర్ణ భవనం నందు భక్తులందరికీ అన్నప్రసాదాలు ఏర్పాటు చేయబడ్డాయి.ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి వారు మాట్లాడుతూ మన వైదికసంప్రదాయంలో శ్రావణ మాసాన వరలక్ష్మీవ్రతాన్ని ఆచరించడం సంప్రదాయంగా వస్తున్నదని అన్నారు. ఈ శ్రావణమాసం సర్వదేవతా ప్రీతికరంగా చెప్పబడుతోందన్నారు. ధార్మిక కార్యక్రమాల నిర్వహణలో భాగంగా దేవస్థానం ఈ వరలక్ష్మీవ్రతాలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ సామూహిక వరలక్ష్మీ వ్రతంలో గిరిజన చెంచు సోదరీమణులకు అవకాశం కల్పించామన్నారు. చెంచు ముత్తైదువులను ఎంపిక చేయడంలో ఐ.టి.డి.ఏ అధికారులు మరియు వారి సిబ్బంది ఎంతగానో సహకరించారన్నారు. ఈ సందర్భంగా ఐ.టి.డి.ఎ అధికారులకు ధన్యవాదములు తెలియజేశారు.కాగా చెంచుల సంస్కృతి సంప్రదాయాలలో శ్రీశైలమహాక్షేత్రానికి ఎంతో ప్రత్యేకస్థానం ఉందన్నారు. గిరిజన చెంచులు మల్లికార్జునస్వామివారిని తమ అల్లునిగా, భ్రమరాంబాదేవి అమ్మవారిని తమ కూతురిగా భావిస్తారన్నారు.ఈ సామూహిక వ్రత కార్యక్రమములో అధికసంఖ్యలో భక్తులు పాల్గొనడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. జ్యోతిర్లింగ స్వరూపుడైన శ్రీమల్లికార్జునస్వామివారు మహాశక్తి స్వరూపిణి శ్రీభ్రమరాంబాదేవివారు స్వయంవ్యక్తంగా వెలసిన శ్రీశైలమహాక్షేత్రంలో వరలక్ష్మీవ్రతాన్ని జరిపించుకునే వారందరు కూడా ఎంతో అదృష్టవంతులన్నారు. అందరికీ శ్రేయస్సు కలుగుతుందన్నారు.శ్రీశైలమహాక్షేత్రంలో చేసే ఏ పుణ్యకార్యమైన వెయ్యింతల ఫలితాన్నిస్తుందని పురాణాలు చెబుతున్నాయన్నారు.అనంతరం ఐ.టి.డి.ఏ ప్రాజెక్టు అధికారి కె. వెంకట శివప్రసాద్ మట్లాడుతూ దేవస్థానం గిరిజన చెంచు భక్తులను వ్రతాలకు ప్రత్యేకంగా ఆహ్వానించడం పట్ల దేవస్థానానికి ధన్యవాదాలు తెలియజేశారు. మూడు జిల్లాలలోని పలుగూడెముల నుండి గిరిజన చెంచు భక్తులు ఈ వ్రతానికి తొడ్డొని రావడం జరిగిందన్నారు.కాగా భక్తులందరూ వ్రతక్రియను సౌకర్యవంతంగా వీక్షించేందుకు వీలుగా చంద్రవతి కళ్యాణమండపంలో ఎల్.ఈ.డి స్క్రీన్లను కూడా ఏర్పాటు చేయడం జరిగింది.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మెగా రెడ్డి.

**ఉదయం న్యూస్ వనపర్తి**



పనుల జాతరలో భాగంగా వనపర్తి మండలం లోని పలు గ్రామాలలో శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు.

వెంకటాపురం గ్రామంలో అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం అంకూరు గ్రామం వద్ద వనపర్తి రోడ్డుపై నూతన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.చిమనగుంటపల్లి సమీపంలో నిర్మించిన రెండు హై లెవెల్ బ్రిడ్జిలను ఎమ్మెల్యే ప్రారంభించారు.అనంతరం చిట్యాల గ్రామంలో నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, మండలాధ్యక్షుడు రవి కిరణ్, మైనార్టీ నాయకులు రహీం, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారిని ఉమాదేవి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, సంబంధిత శాఖ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి: ఏపీ రైతు సంఘం.

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**




కొత్తపల్లి: రైతులకు రైతులకు సకాలంలో యూరియా అందక యూరియా కొరకు సచివాలయ చుట్టూ జరుగుల దుకాణాల చుట్టూ తిరుగుతున్నారు యూరియాను సరఫరా చేయడంలో ప్రభుత్వం యంత్రాంగం ఘోరంగా విఫలమైందని రైతులందరికీ అవసరమైన మేరకు వీర్యాన్ని వెంటనే సరఫరా చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రాజశేఖర్ మండల అధ్యక్షులు గంగన్న డిమాండ్ చేశారు శుక్రవారం నాడు పెద్ద గుమ్మడాపురం గ్రామం రైతులతో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులు మనకు కావలసినంత యూరియా ఉంది ఎవరు ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదు అని ప్రకటనలు చేస్తున్నారు కానీ ఆ యూరియా ఎక్కడ ఉందో చెప్పాలన్నారు యూరియా దొరకక రైతులు షాపులో పెట్టా సచివాలయాల వెంట వ్యవసాయ శాఖ కార్యాలయం వెంట తిరుగుతున్న అవసరమైన మేరకు యూరియా దొరకడం లేదని కొత్తపల్లి మండలంలో ఎక్కువగా మొక్కజొన్న పంట సాగు చేశారు వాటికి యూరియా అవసరమవుతుందని అవసరమైన మేరకు యూరియాను సరఫరా చేయడంలో వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వ యంత్రాంగం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు అధిక వర్షాల వల్ల మొక్కజొన్న ఎర్రబారి జోములు పోతున్నాయని ఇలాంటి సమయంలో యూరియా అవసరం ఎక్కువగా ఉంటుందని ఇప్పటికైనా అవసరమైన మేరకు ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులు యూరియాను రైతులకు అందించాలని వారి డిమాండ్ చేశారు అనంతరం పెద్ద గుమ్మడా పురం గ్రామం రైతు సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది కమిటీ అధ్యక్షులుగా శ్రీరాములు ఉపాధ్యక్షులుగా మహేశ్వ రెడ్డి, శ్రీను కార్యదర్శిగా వెంకటేశ్వర్లు సహాయ కార్యదర్శులుగా చాబోలు రాజు గుర్రం రాజు కోశాధికారిగా వెంకన్నతో పాటు కమిటీ సభ్యులుగా సుబ్బరాయుడు

హరికృష్ణ యాదవ్ శ్రీనివాసులు నాయక్ రామకృష్ణ లక్ష్మీరెడ్డి గోపాల్, దొంతుల గోపాల్ సహదేవుడు అనకాపల్లి మల్లయ్యలను ఎన్నుకోవడం జరిగింది



# అర్హులైన వికలాంగుల పెన్షన్లు తొలగించడం మానుకోవాలి: సిపిఎం.



**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

అనర్హులకు పెన్షన్ తొలగిస్తున్నామననే పేరుతో కొంతమంది అర్హులైన వికలాంగుల పెన్షన్లను కూడా అధికారులు తొలగిస్తున్నారని ఇలాంటి చర్యలను వెంటనే మానుకొని అర్హులైన వారందరికీ పెన్షన్లు కొనసాగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి .యేసు రత్నం మండల కార్యదర్శి ఎన్ స్వాములు డిమాండ్ చేశారు శుక్రవారం నాడు శివపురం లో వారు పర్యటించి తొలగించినలబ్ధిదారుల వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివపురం గ్రామంలో 9 మంది పెన్షన్లను తొలగించారని అందులో వడ్డెమాను యాకోబుకు 80 శాతం అంగవైకల్యం తో ఏ పని చేతకాక బాధపడుతుంటే అధికారులు సదరన్ క్యాంపులో సర్టిఫికెట్లు కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు ఏ పని చేతగాని అతనికి మంజూరు చేసిన 6000 రూపాయల వికలాంగుల పెన్షన్ తొలగించారని ఇలాంటి వారి పట్ల అధికారులు పునరాలోచించి పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు మండలంలో దాదాపు 422 మంది లబ్ధిదారులు పెన్షన్ పొందుతున్నారని అనర్హుల పేరుతో దాదాపు 70 మందికి పెన్షన్లు తొలగించినట్లు నోటీసులు ఇచ్చారని ఆరోపించారు అనర్హుల పెన్షన్లను తొలగిస్తే ఎవరికీ అభ్యంతరం లేదుగానీ అనర్హుల పేరుతో అర్హులైన లబ్ధిదారులను తొలగించడం సరికాదని అధికారులు మరోసారి వారిని పరిశీలించి అర్హులైన వారందరికీ పింఛన్లను తొలగించకుండా కొనసాగించాలని డిమాండ్ చేశారు అర్హుల పింఛన్లు తొలగిస్తే లబ్ధిదారుల తో సిపిఎం పార్టీ ఆందోళన చేస్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎస్ సంజీవ రాయుడు,దేవకుమార్ ,గోపాల్ తదితరులు పాల్గొన్నారు

ఉదయం న్యూస్



# కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు డాక్యుమెంట్ల ధృవీకరణకు హాజరుకావాలి

**వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్పీ శ్రీ ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ గారు**

**కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు గమనిక**

**కానిస్టేబుళ్లుగా ఎంపికైన అభ్యర్థులు 25వ తేదీ, 26 వ తేదీల్లో ఉదయం 9 గంటలకు జిల్లా పోలీస్ కార్యాలయంలో హాజరుకావాలి**



**కడప ( బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**

గత డిసెంబర్ మరియు జనవరి నెలలలో జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రం (డి.టి.సి)లో నిర్వహించిన కానిస్టేబుల్ ఉద్యోగాల ఎంపిక ప్రక్రియకు హాజరైన అభ్యర్థుల్లో, సివిల్ మరియు ఏ పి ఎస్ పి విభాగాల్లో ఎస్ సి టి– పిసి తుది రాత పరీక్షలో ఎంపికైన పురుష మరియు మహిళా అభ్యర్థులు, 25 వ తేదీ సోమవారం, 26 వ తేదీ మంగళవారం ఉదయం 9 గంటలకు సంబంధించిన డాక్యుమెంట్స్ తీసుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో హాజరుకావాలని జిల్లా ఎస్పీ శ్రీ ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ గారు

గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 25- 08-2025న హాల్ టికెట్ నెంబర్లు 4001160 నుంచి 4206930 వరకు గల అభ్యర్థులు హాజరు కావాలన్నారు. 26-08-2025 న 4214369 నుంచి 4504602 వరకు ఉన్న హాల్ టికెట్ నెంబర్లు గల అభ్యర్థులు హాజరు కావాలన్నారు. అభ్యర్థులు తీసుకురావలసిన ధృవీకరణ పత్రాలు అన్నింటిని తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు.

## వీధి కుక్కల కేసులో సుప్రీం సంచలన తీర్పు

**ఢిల్లీ, ఉదయం న్యూస్**




ఢిల్లీ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన వీధి కుక్కల కేసులో ఎట్టకేలకు తీర్పు వెలువడింది. త్రిసభ్య ధర్మాసనం వీధి కుక్కలపై దేశవ్యాప్త మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో అమలు చేయాలని సూచించింది.

కుక్కలను టీకాలు, డీవార్మింగ్ చేసి తిరిగి అదే ప్రాంతంలో విడిచివేయాలని సుప్రీం పేర్కొంది. రేబిస్,ఆక్రోశ స్వభావం ఉన్న కుక్కలను విడిచిపెట్టరాదని ఉత్తర్వులు జారీ చేసింది.

## బ్రహ్మంగారిమఠంలో అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించాలి..

**అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు..**

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠం తన నియోజకవర్గంలో ఉన్నందున మఠాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలని నిన్న జరిగిన సోమిరెడ్డి పల్లె సహకార పరపతి సంఘం అధ్యక్షుని ప్రమాణ స్వీకార ఉత్సవ సభలో శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ప్రజలు, నాయకుల అందరి సమక్షంలో చెప్పిన విషయం విదితమే. అదే దృఢ సంకల్పంతో స్థానిక ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఇప్పటికే అభివృద్ధి పనుల ప్రకటన కూడా చేయడం జరిగింది. అందులో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే బ్రహ్మంగారి మఠానికి విచ్చేసి అధికారులతో మాట్లాడి వెంటనే డ్రైనేజ్ పనులు అలాగే అభివృద్ధి పనులకు మార్క్ ఇచ్చి పనులు ప్రారంభించాలని ఆయన సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే తొలగించిన షాపుల స్థానంలో వెంటనే మార్క్ ఇచ్చి పనులు ప్రారంభించే విధంగా చూడాలని ఆయన సంబంధిత అధికారులకు తెలిపారు. ఇప్పటికే షాపులు తొలగించి చాలా రోజులైందని అందువల్ల షాపుల యజమానులు కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారని, అందువల్ల వెంటనే వారికి మార్క్ చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి పనులకు గాను నాలుగు కోట్ల రూపాయల వరకు ఎస్టిమేషన్ వేసి బ్లూ ప్రింట్ తీసి కలెక్టర్ కు పంపినట్లయితే ఆయన వెంటనే నిధులు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో పాటు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి,నాయకులు ఎస్సార్ శ్రీనివాసులురెడ్డి, ముడుమాల పోలిరెడ్డి, సోమిరెడ్డి పల్లె సహకార పరపతి సంఘం అధ్యక్షులు సాంబశివారెడ్డి మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నరసింహ గౌడ్, సుధాకర్ యాదవ్ పూజ శివయ్య గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# చాపాడు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ

**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



కడప జిల్లా మైదుకూరు రూరల్ పరిధిలోని చాపాడు పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్.పి శ్రీ ఈ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ గారు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి సమస్య అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదు దారులకు న్యాయం చేయాలని ఎస్.ఐ చిన్న పెద్దయ్య ను ఆదేశించారు. ఉమెన్ హెల్ప్ డెస్క్ ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. స్టేషన్ పరిసరాలు పరిశీలించారు. వివిధ కేసుల్లో పట్టుబడ్డ వాహనాలను త్వరగా డిస్పోజ్ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ కేసులు త్వరగా విచారించి పరిష్కరించాలన్నారు. వారం లోగా రికార్డులు అప్ డేట్ చేసుకోవాలని ఆదేశించారు. సిబ్బందితో మాట్లాడి వారికి కేటాయించిన విధుల గురించి తెలుసుకున్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దొంగతనాలు, ఇతర నేరాలు జరగకుండా పగలు, రాత్రి ముమ్మరంగా గస్తీ నిర్వహించాలని ఆదేశించారు. స్టేషన్ లో సి.సి.టి.ఎన్.ఎస్ పనితీరును పరిశీలించారు. అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ తదితర నేరాలు జరగకుండా గట్టిగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు వచ్చే ఫిర్యాదులపై సత్వరం స్పందించి క్షుణ్ణంగా విచారణ జరిపి నిర్దిష్ట సమయంలో పరిష్కరించాలని ఆదేశించారు. ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. స్టేషన్ లో సిబ్బంది విధులను గురించి జిల్లా ఎస్.పి గారు అడిగి తెలుసుకున్నారు. మరింత సమర్ధవంతంగా విధులు నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు. వృత్తి పరమైన సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, పరిశీలించి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను(బ్లాక్ స్పాట్స్) గుర్తించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాత నేరస్థులు, సస్పెక్ట్ ల కార్యకలాపాలపై నిఘా ఉంచాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలకు వెళ్లి ప్రజల తో ముఖాముఖి మాట్లాడి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని ఆదేశించారు. గ్రామాల్లో నైట్ హాల్ట్ చేయాలని ఆదేశించారు.

## దివ్యాంగుల పింఛన్లను తొలగించడం చాలా దారుణం

**నడవలేని స్థితిలో ఉన్న వారికి పింఛన్ తొలగింపు చాలా అన్యాయం.**

**వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నగేష్ యాదవ్.**

**తుగ్గలి: ఉదయం న్యూస్:**



కూటమి ప్రభుత్వానికి దివ్యాంగులన్న కనికరం లేదని,అలాంటి వారిపై కూటమి ప్రభుత్వం కక్ష కట్టిందని,అర్హత ఉన్నా పింఛన్ తొలగింపు నోటీసులు అందించి పింఛన్ సొమ్ము ను ఆపేశారని వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నగేష్ యాదవ్ అన్నారు. గురువారం జీ. ఎర్రగుడి గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దివ్యాంగుల ఉసురు ముఖ్యమంత్రి చంద్రబాబుకు తప్పక తగులుతుందన్నారు. పుట్టుకతోనే వైకల్యం ఉన్న వాళ్ల పింఛన్ లు తొలగిస్తున్నారని. వైకల్యం పూర్తిస్థాయిలో ఉన్నా 40 శాతం కంటే తక్కువ ఉందని చూపి పింఛన్ తొలగించడం దుర్మార్గం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏమి పాపం చేశారని దివ్యాంగుల పింఛన్లు తొలగిస్తున్నారో సమాదానం చెప్పాలన్నారు. తొలగించిన వికలాంగుల పింఛన్లను పునరుదించాలని లేకపోతే వైసిపి పార్టీ ఆధ్వర్యంలో వికలాంగులతో కలిసి మంత్రాలయం–బెంగళూరు రహదారిని 24 గంటలు నిర్బంధిస్తామని ఆయన తెలిపారు.

# ముద్దాయికి జీవిత కాలపు శిక్ష

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



ఓ మహిళని మోసం చేసి పెళ్లి చేసుకుంటానని చెప్పి నెల రోజులపాటు వాడుకొని మానభంగం చేసిన కేసులో సాన రవికుమార్ అనే వ్యక్తికి జీవిత కాలపు శిక్ష పడినట్లు భీమటం ఎస్ఐ శివప్రసాద్ శుక్రవారం తెలిపారు. ఆ కేసు పూర్వాపరాలు ఇలా ఉన్నాయి. సుమారు 4 సంవత్సరాల క్రితం మన భీమటం పిఎస్ క్రైం నంబర్. 10/2023 %బ/ం 376,313,420 తీ/ష% 34 ఐపీసి నేరం జరిగిన తేదీ %ూతీఅశీతీ శీ% 31.1.2023 న నరసన్న పల్లె గ్రామం బ్రహ్మంగారిమఠం మండలం. రిపోర్టు 31.01.2023 సాయంత్రం 04గంటల కు. ఎస్ సి నంబర్. 238/2023 ముద్దాయిలు ఏ1.సాన రవి కుమార్ వయసు 24 సంవత్సరాలు తండ్రి రామయ్య, సాఫ్ట్వేర్ ఇంజనీర్, నరసన్నపల్లి గ్రామం బి.మఠం మండలం . ఏ 2 సాన రామయ్య, ఏ 3 రమణమ్మ, ఏ4 లత ఏ5 వాణి ల పైన పిర్యాది. బాధితురాలు మొతుకురి శ్రావణి, వయస్సు:22 సంవత్సరాలు, తండ్రి గుర్రయ్య, నరసన్నపల్లి గ్రామం బి.మఠం మండలం.

కేసు వివరాల్లోకి వెలితే బాధితురాలు అయిన మొతుకురి శ్రావణినీ మొదటి ముద్దాయి అయిన సాన రవి కుమార్ పిర్యాదిని మాయమాటలు చెప్పి ప్రేమిస్తున్నాను అని పెళ్లి చేసుకుంటాను అని నమ్మించి బెంగుళూరు కి తీసుకొని పోయి ఒక నెల పాటుగా పిర్యాది నీ అనుభవించి మానభంగం చేసి ఆయా తర్వాత పిర్యాది నన్ను పెళ్ళి చేసుకోవాలని అడగగా నేను నిన్ను పెళ్ళి చేసుకోను అని ఆ అమ్మాయిని మోసం చేసి మానభంగం చేసిన ముద్దాయి పైన మరియు అందుకు సహకరించిన ఏ 2 %శీ% ఏ5 ల పైన పిర్యాదు. ఈ కేసులో ఏడవ ఏడిజె కోర్టు కడప నందు సాక్షులను విచారించి ఈ దినం అనగా 22.08.2025 నా ఏడవ ఎడిజె జడ్జ్ గారైన రాజశ్రీ జి.ఎస్. రమేష్ కుమార్ గారు ముద్దాయిపైన నేరం రుజువైనందున ముద్దాయికి జీవిత ఖైదు శిక్ష మరియు 1.5 లక్షలు జరిమానా విధించడమైనది. మిగతా ఎ 2 టు ఎ5 ల పైన కేసు

కొట్టివేయడమైనది. ఈ కేసులో అప్పటి మైదుకూరు రూరల్ సీఐ వై. నరేంద్ర రెడ్డి గారు కేసు రిజిస్టర్ చేసి ముద్దాయిలను అరెస్టు చేసి చార్జిషీట్ వేసి ఉన్నారు. సరైన సమయంలో సాక్షులను కోర్టుకు హాజరు పరిచి ముద్దాయిలకు శిక్ష పడేలా చేసిన మైదుకూరు రూరల్ సీఐ జే.శివ శంకర్ గారి పర్యవేక్షణలో భీమటం ఎస్ఐ శివ ప్రసాద్ కోర్టు కానిస్టేబుల్ పోలీస్ 1005 బి.రాజశేఖర్ మరియు హెడ్ కానిస్టేబుల్ 859 జి.సుబ్బారాయుడు, కోర్ట్ మోని ట్రైనింగ్ సెల్ లు కృషిచేసి ఉన్నారు ఈ కేసును అడిషనల్ పిపి శ్రీ జాస్మిన్ బేగం గారు తన బలమైన వాదనలతో ముద్దాయికి శిక్షపడేలా వాదనలు వినిపించి ఉన్నారు.

## ఎమ్మార్పీఎస్ మీసాల ప్రభుదాసు కు ఘన నివాళులు

**పిడుగురాళ్ల ఉదయం న్యూస్ ఆగస్టు 22 :**



పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు స్వర్గీయ మీసాల ప్రభుదాస్ 10వ వర్ధంతిని ఎమ్మార్పీఎస్ నాయకులు నాయకులు, ఆయన అభిమానులు, గుర్రం జాషువా విగ్రహం వద్ద వర్ధంతి వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్డ్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్నాథ్, అంబేద్కర్ ప్రచార సేవా సమితి అధ్యక్షులు డేగల అబ్రహం, బోడపూడి జీవరత్నం, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వర్ల అగస్టిన్, రామ ఇశ్రాయేలు, యేసుపోగు సాగర్, మల్లెల రాజేష్, డోప్పులపూడి ప్రకాష్, మీసాల కుమార్, బంక అశోక్, మందా. సాగర్, బంకా నాని, చింతల అన్నరావు, తాళ్లూరు చందు, వై. రాజేష్ వై.లక్ష్మణ్, షేక్ సైదా (జానపాడు) తదితరులు ముందుగా ప్రభుదాసు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు.

## దొంగ రికార్డులు సృష్టిస్తున్న రెవెన్యూ అధికారులపై చర్యలు కరువు:- సిపిఐ

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



మండలంలో దొంగ రికార్డులు సృష్టిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవడంలో జిల్లా అధికారులు విఫలమయ్యారని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ బి.మఠం మండలం ముడమాల గ్రామపంచాయతీలోని చిన్నాయపల్లె గ్రామ ఎస్సీ కాలనీకి చెందిన బత్తుల ప్రభాకర్ తండ్రి యాకోబు అనే వ్యక్తి 0.42 సెంట్లు ప్రభుత్వ పోరంబోకు పొలంలో 25 సంవత్సరాల పైబడి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే రీసర్వే జరిగే సమయంలో ఆ పొలంలో నేను 25 సంవత్సరాల నుంచి అనుభవంలో ఉన్నాను. నా పేరు ఆన్లైన్ చేసి పట్టా ఇవ్వండి. అని రెవెన్యూ అధికారులను అడగ్గా ఇది ప్రభుత్వ పోరంబోకు పొలము ఇది ఆన్లైన్ చేయడానికి కుదరదు అని చెప్పినారు. బత్తుల ప్రభాకర్ అనుభవంలో ఉన్న 0.42 సెంట్లలోని భూమి లో కొంత భాగం 0.28 సెంట్లు జాతీయ రహదారి విస్తరణలో పోయింది. దీనిపై కన్నేసిన రెవిన్యూ అధికారులు పక్కనే సర్వే నెంబర్ 326/2 లో 3.83 ఎకరాలు పట్టా కలిగిన గుడిమే పారి అజరయ్య అనువారికి 0.42 సెంట్లు ఆన్లైన్ చేయించడం జరిగింది. బత్తుల ప్రభాకర్ అనే వ్యక్తి 8 సార్లు స్పందనలో ఫిర్యాదు చేయగా ఇతనికి తప్పుడు రిపోర్టు ఇచ్చి గుడిమె పారి అజరయ్య పేరుమీద జాతీయ రహదారిలో పోయిన 0.28 సెంట్లు కు నష్టపరిహారం కొరకు జాతీయ రహదారి కార్యాలయంకు పంపినారు. ఇది పూర్తిగా రెవెన్యూ అధికారుల కనసన్నల్లోనే జరిగింది. కాసులకు కక్కుర్తి పడి బ్రహ్మం గారి మఠం మండలంలో వందల సంఖ్యలో దొంగ రికార్డులు సృష్టిస్తున్నారు. అదేవిధంగా %చీఎ%-67 మరియు గ్రీన్ ఫీల్డ్ హైవేలో పదుల సంఖ్యలో దొంగ రికార్డులు సృష్టించి ఆన్లైన్ చేసుకొని రాజకీయ నాయకుల జోక్యంతో ప్రభుత్వ సొమ్మును అడ్డంగా మింగేశారు. దొంగ రికార్డులు సృష్టించడంలో ఆన్లైన్ చేయించడంలో వీఆర్ఏలు వీఆర్వోలు ఇందులో అనుభవం కలిగివున్నారు. వారిపై కనీస చర్యలకు కూడా పై అధికారులు ఆలోచించడం లేదు. మిగతా అధికారులు కూడా వారితో కలిసి పేద ప్రజల

రక్తాన్ని జలగల్లా పీడిస్తున్నారు. తహసిల్దార్ ఎవరైనా సరే చేపించే బాధ్యత నాదే అని ఒక అధికారి విచ్చలవిడిగా అక్రమ ఆన్లైన్లు దొంగ రికార్డులు సృష్టిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి బి. మఠం మండలంలోని రెవెన్యూ అధికారులపై విచారణ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా డిమాండ్ చేస్తున్నాము. లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని దళిత గ్రామాల్లో పర్యటించి ఎక్కడెక్కడ దొంగ రికార్డులు సృష్టించారు. ఆధారాలతో పెద్ద ఎత్తున ఆందోళనలు చేసి అధికారులను తొలగించే వరకు ఉద్యమిస్తామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు సోమిరెడ్డిపల్లి నారాయణ, చేజర్ల రవి లు పాల్గొన్నారు.

## తుగ్గలి ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారిణిగా రోజా రమణి

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారిణిగా కె.రోజా రమణి శుక్రవారం రోజున బాధ్యతలు స్వీకరించారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం రోజున బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోనే పేద ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు తాను కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు కూడా వైద్యం పట్ల నిర్లక్ష్యం చేయకుండా ఆసుపత్రి కు వచ్చి వైద్య సేవలు పొందాలని తెలిపారు. ప్రభుత్వం ప్రజల కొరకు ప్రభుత్వ ఆసుపత్రి నందు అన్ని రకాల వసతులను ఏర్పాటు చేసిందని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుగ్గలి ప్రాథమిక వైద్యశాల వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలాల అమావాస్య.....




**ఆగస్టు 23 శనివారం అమావాస్య సందర్భంగా...**

**ఉదయం న్యూస్**

కేవలం వ్రతాన్ని ఆచరించడం వల్ల తమ పిల్లలకు అపమృత్యు భయం తొలగిపోయి ఆయురారోగ్యాలు వృద్ధి చెందేలా చేసే పర్వదినం పోలాల అమావాస్య. పోలేరమ్మ అమ్మవారు గ్రామ దేవత. దాదాపు ప్రతి ఊరి పొలిమేర్లలో అమ్మవారు కొలువుదీరి పూజలందుకుంటూ ఉంటుంది. పోలేరమ్మ సంతానం లేని వారికి సంతానం ప్రసాదిస్తుందని, సంతానం కలిగిన వారికి కడుపు చలువ చేస్తుందని విశ్వాసం. అటువంటి దేవతను పూజస్తూ వ్రతం చేసే పర్వదినమే పోలాల అమావాస్య.శ్రావణ మాసంలోని కృష్ణపక్ష అమావాస్య "పోలాల అమావాస్య". దీనికే 'పోలా అమావాస్య', 'పోలాలమావాస్య', 'పోలాంబవ్రతం' వంటి పేర్లు కూడా ఉన్నాయి. పోలాల అమావాస్య ఆచరణ వెనుక ఆసక్తికరమైన గాథ ప్రచారంలో ఉంది. పూర్వం ఒక గ్రామంలో బ్రాహ్మణ దంపతులు నివసిస్తూ ఉండేవారు. వారికి ఏడుగురు కుమారులు కలిగారు. యుక్త వయస్సు రాగానే వారందరికీ వివాహాలు చేశారు. వారికి సంతానం కూడా కలిగింది. గ్రామంలో విడివిడిగా నివసించసాగారు. తమ సంతానం బాగా ఉండాలంటే 'పోలాంబ' అమ్మవారిని శ్రావణమాసంలో అమావాస్యనాడు పూజిస్తూ వ్రతం చేయాలని విన్న ఆ ఏడుమంది శ్రావణమాసం కోసం ఎదురు చూడసాగారు. శ్రావణమాసం వచ్చింది. అనేక వ్రతాలు ఆచరించారు. చివరి రోజు అయిన అమావాస్యనాడు పోలాంబ వ్రతం ఆచరించేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే వ్రతం రోజు ఉదయాన్నే ఏడవ కోడలి కుమారుడు మరణించాడు. అందువల్ల వ్రతం చేయలేకపోయారు. మరుసటి సంవత్సరం వ్రతం చేసేందుకు ప్రయత్నం చేశారు. కానీ మళ్ళీ ఆ సంవత్సరమూ ఏడవ కోడలి మరో బిడ్డ మరణించింది. దీనితో వ్రతం చేయలేక పోయారు. ఈ విధంగా ప్రతి సంవత్సరం వ్రతం చేసేందుకు ఏర్పాట్లు చేసుకోవడం... ఆ రోజు ఉదయం ఏడవ కోడలి బిడ్డ మరణించడం వ్రతం చేయలేకపోవడం... ఈ విధంగా ఏడు సంవత్సరాలు జరిగింది. మిగతా ఆరుమంది. కోడళ్ళు ఏడవ కోడలి వల్ల వ్రతం చెడిపోతూవుంది అని తిట్టుకోసాగారు. ఆమెకు ఎక్కడలేని దుఃఖం కలుగుతూ ఉండేది. మరుసటి సంవత్సరం అంటే ఎనిమిదవ సంవత్సరం వ్రతానికి అవసరమైన ఏర్పాట్లు అన్నీ చేసుకున్నారు. అయితే ఆ రోజు ఉదయమే ఏడో కోడలి బిడ్డ చనిపోయింది. ఈ విషయం తెలిస్తే అందరూ నిందిస్తారని, వ్రతం తన వల్ల ప్రతి సంవత్సరం చెడిపోతూ ఉందని, కోప్పడతారని భయపడ్డ ఆమె తన బిడ్డ మరణించిన విషయాన్ని బయటకు చెప్పకుండా... చనిపోయిన బిడ్డ శరీరాన్ని ఇంటిలోవుంచి తోడి కోడళ్ళతో కలిసి వ్రతంలో పాల్గొంది. అందరూ ఆనందంలో వ్రతం చేస్తూవున్నా... తాను మాత్రం యాంత్రికంగా వ్రతంలో పాల్గొంది. రాత్రి వరకూ అలాగే గడిచింది. చీకటి పడి గ్రామం సద్దుమణిగిన అనంతరం చనిపోయిన బిడ్డను భుజాన వేసుకుని గ్రామ పొలిమేరలో ఉన్న పోలేరమ్మ గుడి వద్దకు చేరుకుని, గుడిముందు తన బిడ్డ మృతదేహాన్ని ఉంచి, తన పరిస్థితిని తలుచుకుని దుఃఖించ సాగింది. ఇట్టిస్థితిలో పోలేరమ్మ అమ్మవారు గ్రామసంచారం ముగించుకుని అక్కడికి చేరుకుని ఆమెను చూసి, ఆ సమయంలో ఏడుస్తూ తన వద్ద కూర్చునడానికి కారణం అడిగింది. దీనితో ఆమె గత ఎనిమిది సంవత్సరాలుగా జరుగుతున్నదంతా వివరించింది. వీటన్నింటిని విన్న పోలేరమ్మ అమ్మవారు కరుణించి ఆమెకు అక్షతలు ఇచ్చి పిల్లలను కప్పిపెట్టిన చోట వాటిని చల్లి పిల్లలను వారి వారి పేర్లతో పిలువమని చెప్పింది. ఏడవ కోడలు అదేవిధంగా చేసింది. ఫలితంగా చనిపోయిన పిల్లలందరూ నిద్రనుంచి లేచి వచ్చినట్లుగా లేచి వచ్చారు. వారందరినీ తీసుకుని పోలేరమ్మ అమ్మవారికి నమస్కరించి ఇంటికి చేరుకుంది. మరునాడు ఉదయం గ్రామంలోని వారందరికి ఈ విషయం వివరించింది. అందరూ సంతోషించారు. అంతేకాకుండా అప్పటినుంచీ అందరూ ప్రతి సంవత్సరం వ్రతం చేయడం ప్రారంభించినట్లు కథనం.

వ్రతం రోజు తెల్లవారుఝామునే నిద్రలేచి కాలకృత్యాలు తీర్చుకుని తలస్నానం చేసి ఇంటిని శుభ్రపరచుకుని మహిళలు తమ పిల్లలను వెంటబెట్టుకుని పోలేరమ్మ ఆలయానికి వెళ్ళి పూజలు చేసి ఇంటికి చేరుకుని వ్రతం చేయవలెను. పసుపుతో పోలేరమ్మను చేసుకుని పూజ చేయదలచిన చోట ఏర్పాటు చేసుకున్న పీఠంపై బియ్యంపోసి దానిపైన ఏర్పాటు చేసుకోవాలి. ముందుగా వినాయకుడిని పూజించి తర్వాత అమ్మవారిని షోడశోపచారాలు, అష్టోత్తరాలతో పూజించాలి. సాధారణంగా గౌరీదేవిని పూజచేస్తారు. పూజ ముగించిన తర్వాత పసుపు రాసిన దారానికి పసుపు కొమ్మును కట్టి 'తోరము' తయారు చేసుకుని పూలతో పూజించాలి. తోరమును ఒక దానిని అమ్మవారికి సమర్పించాలి. మిగతా తోరములను పిల్లల మెడలో వేయాలి. తర్వాత 'పెరుగన్నము' నైవేద్యంగా సమర్పించడంతోపాటూ ఆ రోజు దానినే ఆహారంగా స్వీకరించాలి. తిరిగి సాయంత్రం, మరునాడు పూజచేసి వ్రతం ముగించాలి.

# శ్రీ జి టి ఆర్ యం విద్యార్థులకు నగదు బహుమతి పంపిణీ.



శ్రీ జి టి ఆర్ యమ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**

మండల పరిధిలోని స్థానిక శ్రీ జి టి ఆర్ యం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు హెచ్ఐవి ఎయిడ్స్ పై నంద్యాల జిల్లా స్థాయిలో జరిగిన క్విజ్ కాంపిటీషన్ లో యర్రగుంట్ల శ్రీ గంగుల తిమ్మారెడ్డి మెమోరి యల్ గవర్నమెంట్ జూనియర్ కళాశాల విద్యార్థులు అయిన పి. నాగసురేంద్ర, ఫస్ట్ బైపిసి, మరియు, ఎస్. మహమ్మద్ ఉస్మాన్, ఫస్ట్ యం పీ సీ విద్యార్థు లు పాల్గొని జిల్లా స్థాయిలో రెండవ బహుమతిని సాధించి విజేతలుగా నిలిచా రు. ఈ బహుమతి సాధించి నందుకు జిల్లా అధికారులు లెప్రసి ఎయిడ్స్ %ఆ% టి బీ అధికారిణి డాక్టర్ సరదా బాయి మరియు క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ అలీ హైదర్, శ్రీ జి టి ఆర్ యం కళాశాల ఇద్దరి విద్యా ర్థులకు కలిపి రూ.4000లు బహుమతిని అందజేశారు. ఈ జిల్లా స్థాయిలో జరిగిన పోటీలలో మన నంద్యాల జిల్లా ఇంటర్మీడి యట్ కళాశాలల నుండి 10 టీములు పాల్గొన్నారు. మా కళాశాల విద్యార్థులు ఈ బహుమతి సాధించినందుకు ప్రిన్సిపాల్ శ్రీనివాసులు,రెడ్ రిబ్బన్ క్లబ్ కో ఆర్డినేటర్ బాల చింతలయ్య, టీచింగ్ స్టాఫ్, నాన్ టీచింగ్ స్టాఫ్ మరియు విద్యార్థినీ విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# పింఛన్ల పంపిణీపై అనుమానాలు

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆళ్లగడ్డ నియోజకవర్గంసిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో సచివాలయంలో స్పోజ్ ( వితంతు) పింఛన్లు పంపిణీపై అనుమానాలు వస్తున్నాయి. జులై నెలకు సంబంధించి పింఛన్లు తమకు అందలేదని వితంతువులు అంటున్నారు. దీనిపైన అధికారులు సమగ్ర విచారణ, చేయాల్సి ఉంది. అలాగే సచివాలయంలో వికలాంగుల పింఛన్ దారులకు నోటీసులు ఇస్తున్నారు. వాటిపై కూడా వికలాంగులు ఆందోళన చెందుతున్నారు.

# నేరాలను ప్రవృత్తిగా మార్చుకొని దొంగతనాలు చేస్తున్న వ్యక్తి అరెస్ట్ జిల్లా ఎస్పీ. రావుల గిరిధర్ ఐపీఎస్.

**దొంగతనం కేసులను ఛేదించిన వనపర్తి రూరల్ పోలీసులు**

**11 లక్షల 43 వేలు నగదు 30 గ్రాముల బంగారం హెూండా షైన్ బైక్ 1 మొబైల్ ఫోన్ స్వాధీనం**

**వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ.**

**నిందితుని వివరాలు**

**A1) మీనుగ రమేష్ తండ్రి కురుమయ్య, వయసు:32 సంవత్సరాలు, వృత్తి: పెయింటర్, నివాసం:బుసిరెడ్డిపల్లి గ్రామం, పానగల్ మండలం, వనపర్తి జిల్లా,**

**ఉదయం న్యూస్ వనపర్తి**





నేరస్తుని పట్టుకున్న విధానం: నమ్మదగిన సమాచారం మేరకు వనపర్తి సీఐ, కృష్ణయ్య సూచనల మేరకు ఈరోజు తేది: 21-08-2025 నాడు ఉదయం 05:30 గంటల సమయములో వనపర్తి రూరల్ 2వ ఎస్సై, మరియు సిబ్బంది వనపర్తి పట్టణ పరిధిలో గల మర్రికుంట బస్ స్టాప్ దగ్గర రోడ్డుపై వాహనాలను తనిఖీ చేస్తుండగా, నేరస్తుడు తన మోటార్ సైకిల్ పై వనపర్తికి వస్తుండగా, తన బైక్ డాక్యుమెంట్ అడుగుతూ మోటార్ సైకల్ ను తనిఖీ చేయగా, మోటార్ సైకిల్ ట్యాంక్ కవరులో నగదు, స్క్రూ డ్రైవర్ మరియు హక్సా బ్లేడు కనిపించగా, అతనిని అడుగగా సరైన వివరణ ఇవ్వనందున, అతనిని అదుపులోకి తీసుకొని పోలీసు స్టేషన్ కు తీసుకొచ్చి విదారించగా, తన నేరములను ఒప్పుకొనగ, అతని వద్ద దొంగిలించిన సొత్తును స్వాధీనపరుచుకొని, అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.నేరస్తుని నుండి11 లక్షల 43 వేలు నగదు 30 గ్రాముల బంగారం హెూండా షైన్ బైక్ 1 మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు .నేరస్తునిపై వివిధ పోలీస్టేషన్లో నమోదు వనపర్తి రూరల్బిజినేపల్లి, కొత్తకోట పోలీ స్టేషన్లో వివిధ దొంగతనం నేరాలలో కేసులు నమోదయ్యాయని ఎస్పీ తెలిపారు. ఈ నేరస్థులను పట్టుకోవడంలో కీలకపాత్ర పోషించిన వనపర్తి సీఐ, కృష్ణయ్య,వనపర్తి రూరల్ ఎస్సైలు, జలంధర్ రెడ్డి, మరియు వేణుగోపాల్ మరియు పోలీసు కానిస్టేబుళ్ల రఫి,అంజనేయులు, నవీన్ గౌడ్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి నగదు రివార్డు అందజేసి అభినందించారు.

అదేవిధంగా దొంగత నాలను ప్రవృత్తిగా మార్చుకొని నేరాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరి ంచడం జరుగుతుందని తెలిపారు. పదేపదే పోలీసు హెచ్చరికలను పెడ చెవిన పెడుతూ నేరాలకు పాల్పడుతున్న వారిపై పిడి యాక్ట్ సైతం నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

# డికెకు సిఎం పదవి దక్కేనా?

**నివురుగప్పిన నిప్పులా అసంతృప్తి**

**అంతుచిక్కని కాంగ్రెస్ తీరు**

బెంగళూరు: కర్ణాటకలో 'సీఎం మార్పు' అంశంపై పార్టీలో అంతర్గత కలహాలు కొనసాగుతున్నాయి. డికె శివకుమా÷– నివురుగప్పిన నిప్పులా తన కోరికణను అణచివేసుకుని పైకి సౌమ్యుడిలా కనిపిస్తున్నారు. తను పోరాటం చేసి అధికారంలోకి తీసుకుని వస్తే సిఎం పీఠం దక్కడం లేదన్న బాధలో కుమిలిపోతున్నారు. మరోవైపు ఐదేళ్లు తనే సిఎంనని సిద్దరామయ్య భీష్మించుకున్నారు. ఐదేళ్లూ తానే ముఖ్యమంత్రినని ఓవైపు సిద్ధరామయ్య నొక్కి చెబుతున్నా.. అటు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్.. తన చేతుల్లో ఏమీ లేదంటూనే 'ఆశ పడటంలో తప్పులేదు కదా' అనే సంకేతాలిస్తున్నారు.

అయితే సీఎం మార్పునకు పార్టీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో శివకుమార్ అసంతృప్తితో ఉన్నట్లు– తెలుస్తోంది. తాను కూడా ఎప్పటికై–నా ముఖ్యమంత్రి పదవిని స్వీకరిస్తానని పలుమార్లు బహిరంగంగానే చెప్పిన డీకే.. తన వ్యాఖ్యల ద్వారా ఆ పీఠంపై తనకున్న ఆశను వెలిబుచ్చుతున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా డీకే వ్యవహరించిన తీరు చర్చనీయాంశంగా మారింది. ఇటీవల జరిగిన కర్ణాటక అసెంబ్లీ సమావేశంలో శివకుమార్ తన రాజకీయ జీవితం గురించి మాట్లాడుతూ.. ఆరెస్సెస్తో తనకున్న సంబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆరెస్సెస్ గీతమైన 'నమస్తే సదా వత్సలే'ను ఆయన పాడడంతో భాజపా నాయకులంతా చిరునవ్వులు చిందిస్తూ, బల్లలపై చప్పట్లు–చరుస్తూ.. నినాదాలు చేశారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్గా మారడంతో అసెంబ్లీలో శివకుమార్ ప్రవర్తనపై నెట్టింట మరోమారు చర్చ మొదలైంది. తనకు సీఎం పీఠం ఇవ్వకపోతే భాజపాలో చేరే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీని, సిద్ధరామయ్యను బెదిరించేందుకే ఆయన ఈవిధంగా చేసి ఉంటారని పలువురు నెటిజన్లు చర్చించు కుంటున్నారు. ఇటీవల స్వాతంత్య్ర వేడుకల్లో ప్రధాని మోదీ ఆరెస్సెస్ను ప్రశంసించడాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే తప్పుపట్టిన నేపథ్యంలో శివకుమార్ పరోక్షంగా ఆయనకు పార్టీ మార్పు గురించి హెచ్చరికలు చేసి ఉంటారని మరికొందరు భావిస్తున్నారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి పదవిపై రాష్ట్ర కాంగ్రెస్లో తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది. సిద్ధరామయ్య, డీకే శివకుమార్లు రెండున్నరేళ్ల పాటు– పదవిలో కొనసాగేలా ఓ అంగీకారానికి వచ్చారన్న వార్తలూ వచ్చాయి. పలు కేసుల్లో సిద్ధరామయ్య పేరు బయటకు రావడంతో సీఎంగా ఆయనను తొలగించాలన్న డిమాండ్లు తెరపైకి వస్తున్నాయి.

# ప్రజాస్వామ్యంలో నిరంకుశం పనికిరాదు !

ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భావించే భారతదేశంలో ఆరోగ్యకరమైన రాజకీయ వాతావరణం లేకుండా పోతోంది. అధికారం చేపట్టిన నేతలు నిరంకుశమనే విషసంస్కృతిని పెంచి పోషిస్తున్నారు. అన్ని వ్యవస్థలతో పాటు మీడియా పైనా నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు. తాము కోరుకున్నది మీడియాలో రావాలన్న అహంకారంతో ఉన్నారు. లేకుంటే మాకు వ్యతిరేకంగా మీడియా కథనాలు రాస్తోందని అక్కసు వెళ్లగక్కుతున్నారు. అలాగే మీడియా సంస్థలపై కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారు. మీడియా ప్రతినిధులను దరిదాపుల్లోకి రాకుండా చూస్తున్నారు. సొంత మీడియాలను ప్రోత్సహిస్తూ..డబ్బా కొట్టుకుంటున్నారు. అహంకారం పతన హేతవు... ఇది అందరికీ తెలుసు.. కానీ మోడీ, మమతా బెనర్జీ, కెసిఆర్,జగన్ వీరంతా అహంకార పాలకులుగా నిలిచిపోతారనడంలో సందేహం లేదు. మోడీ దేశానికి ఏమీచేయలేదని.. మోడీ అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నారని అధికారంలో ఉండగా కెసిఆర్ తరచూ మండిపడుతూ వచ్చారు. కానీ కెసిఆర్ అంతకు మించిన అహంకారి అని తెలంగాణలో ఎవరిని అడిగినా చెబుతారు. ఇప్పుడాయన కేవలం తను సృష్టించుకున్న ఏకాంతంలో గడుపుతున్నారు. ప్రజల్లో ఎక్కడా కానరావడం లేదు. ఆయన ఎవరినీ దరిచేరనీయరన్నది కూడా అంతే నిజం. అధికారంలో ఉండగా జనగ్ కూడా అదే తరహాలో ఐదేళ్లు అధికారం ఏలారు. జనాలను దూరంగా పెట్టారు. నిజానికి ప్రజాస్వామ్యంలో అహంకారం, నిరంకుశం పనికిరాదు. మోడీ గురించి విమర్శలు చేస్తున్న ఇండియా కూటమి నేతలు తమగతాన్ని కూడా గుర్తు చేసుకుంటే మంచింది. తమవైపు కూడా జనం చూస్తారని గుర్తించాలి. ప్రజాస్వామ్యంలో ప్రజలే దేవుళ్లు..వారిచ్చే ఓటుతో నిరంకుశంగా కాకుండా.. ప్రజాస్వామ్య యుతంగా పాలన సాగించాలి. ఓట్లేసుకోవడం ఎలాగో తెలుసుకుని రాజ్యమేలుతున్న మన రాజకీయ నేతలు అధికారంలోకి రాగానే ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కేస్తున్నారు. ప్రజలను పురుగుల్లా చూస్తున్నారు. పోలీసులను తమ గుప్పిట్లో పెట్టుకుని పాలన చేస్తున్నారు. ప్రజల చెంతకు రావడం, వారి గురించి తెలుసుకోవడం అన్నది మరచి పోయారు. ఇలా జరుగుతుందని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ మహాశయుడు ఆనాడు ఊహించి ఉండరు. లేకుంటే ఎక్కడో ఒక దగ్గర చెక్ పాయింట్ పెట్టేవారు. ప్రజలకు చేరువగా ఉండాల్సిన నేతలు ప్రస్తుతం గిరిగీసుకుని తమ బంగళాలు దాటి రావడం లేదు. ప్రజల సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. దేశంలో మిగతా నేతల సంగతెలా ఉన్నా... మోడీ, కెసిఆర్, జగన్లు అహంకారంలో తారాస్థాయికి చేరుకున్నారు. నిరంకుశంలో హిట్లర్, మోస్సోలీలను మించారు. మోడీని ప్రశ్నించే ముందు ఈ విషయాలను తమకు తాముగా ప్రశ్నించుకుంటే బాగుండేది. ఇకపోతే తెలంగాణలో కెసిఆర్కు ముందు సిఎంలుగా పనిచేసిన వారెవరూ ఎవరు కూడా ఇంత నిరంకుశంగా లేరు. దివంగత ప్రజాయుద్దనౌక గద్దర్, కోదండరామ్ తదితర తెలంగాణ ఉద్యమకారులను కూడా కెసిఆర్ దూరం పెట్టిన విషయాన్ని జనం చూశారు. ఉమ్మడి ఎపిలో చెన్నారెడ్డి లాంటి నేత కూడా ఇంత నిరంకుశంగా పాలించ లేదు. దివంగత వైఎస్ కూడా ఎప్పుడూ ప్రజల్లో ఉండేవారు. ఇప్పుడు విభజన తరవాత అటు కెసిఆర్, ఇటు జగన్ పాలనా పగ్గాలు చేపట్టాక నిరంకుశంగా వ్యవహరించడంతో పాటు ఎదుటి పార్టీలను, వ్యక్తులను గంజిలో ఈగ తీసినట్లుగా వ్యవహరించారు. రాష్ట్రాలను అప్పులకుప్పగా తయారు చేశారు. అందుకే జనం వారిని కూడా నిరంకుశంగానే దూరం పెట్టారు. ప్రజాసంక్షేమం పేరుతో డబ్బుల పందేరంతో ఖాజానాను ఊడ్చేస్తున్న నాయకులు ఎప్పటికైనా జవాబుదారీగా ఉండాల్సిందే. అధికారంలో ఉన్న వారు నిజంగా మంచి పనులు చేస్తే ప్రజలు వారిని దూరం పెట్టరు. ప్రజలు నానా అవస్థలు పడుతున్నా వాటిపై పట్టింపు లేకుండా పాలన సాగిస్తున్నారు. ఇక బిజెపి విషయానికి వస్తే..అన్ని రాష్ట్రాల్లో పాగా వేయాలన్న సంకల్పం ఉంటే మంచిదే. అందుకు మంచి పనులు చేస్తే చాలు. ప్రజలకు ఉద్యోగ,ఉపాధి కల్పించి, జిఎస్టీ వాయింపులు లేకుండా చేసి, ధరలను అదుపులో పెట్టగలిగితే ప్రజలే నేరుగా వచ్చి ఓటేసి బిజెపిని అక్కున చేర్చుకుం టారు. అలా జరగడం లేదు కనుకనే హిమాచల్, కర్నాటకలో దెబ్బకొట్టారు. ఈ క్రమంలో మోడీ కూడా ఆత్మపరిశీలన చేసుకోవాలి. తమ పాలన అంతా బ్రహ్మాండంగా ఉందన్న అహంకారంలో ప్రధాని మోడీ ఉన్నారు. ఎంతో గొప్ప పాలన అందిస్తున్నామని చాటుకుంటున్నారు. త్వరలోనే రెండు రాష్ట్రాలలో జరుగ బోయే అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కోవాల్సి ఉంది. ఈ ఎన్నికలకు ముందు అయినా బిజెపిని ప్రజలకు చేరువ చేసేలా మోడీ ప్రజలకు చేరువ కావాలి. ప్రజాస్వామ్యాన్ని, హక్కులను, న్యాయాన్ని ప్రభుత్వాన్ని, వ్యవస్థలను కాపాడుకోవాల్సి ఉంది. పాలకులు ఇది గమనించి తమపనితీరును మెరుగు పర్చుకుంటే మంచిది. అలాకాకుండా నాయకలు తమ అహంకాన్ని వీడక పోతే కాలగర్భంలో కలసిపోక తప్పదు. ప్రజలతో మంచి అనిపించుకునేలా నిర్ణయాలు తీసుకోవాలి.

# నకిలీ సర్టిఫికెట్లతో కానిస్టేబుల్ ఉద్యోగాలు..

## 59 మందిపై సీసీఎస్‌లో కేసు నమోదు



**తెలంగాణ:** పోలీస్ కానిస్టేబుల్ నియామక ప్రక్రియలో నకిలీ ధ్రువపత్రాల వ్యవహారం కలకలం రేపింది. 2022 నోటిఫికేషన్ ద్వారా ఎంపికైన 59 మంది అభ్యర్థులు ఫేక్ బోనఫైడ్ సర్టిఫికెట్లతో పట్టుబడ్డారు. వీరిలో 54 మంది శిక్షణ పొందుతుండగా.. వారి శిక్షణను నిలిపివేసి కేసు నమోదు చేశారు. ఈ ఘటన రిక్రూట్‌మెంట్ ప్రక్రియపై అనుమానాలు రేకెత్తిస్తోంది.

తెలంగాణ పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్‌లో నకిలీ ధ్రువపత్రాల వ్యవహారం తీవ్ర కలకలం సృష్టించింది. 2022 నోటిఫికేషన్ ద్వారా ఎంపికైన అభ్యర్థులలో కొందరు నకిలీ బొనఫైడ్ సర్టిఫికెట్లు సమర్పించినట్లు పోలీసు శాఖ గుర్తించింది. ఏకంగా పోలీసు శాఖలోనే ఇలాంటి అక్రమాలు వెలుగులోకి రావడం ఆందోళన కలిగిస్తోంది. పోలీసుల దర్యాప్తులో మొత్తం 59 మంది అభ్యర్థులు ఫేక్ బోనఫైడ్స్ సమర్పించినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. వీరిలో 54 మంది ఇప్పటికే కానిస్టేబుళ్లుగా ఎంపికై శిక్షణలో ఉన్నారు. ఈ అక్రమాలకు పాల్పడిన వారిపై తాజాగా సెంట్రల్ క్రైమ్ స్టేషన్ లో కేసు నమోదైంది.

ఈ కేసు నమోదు కావడంతో నకిలీ సర్టిఫికెట్లు సమర్పించిన అభ్యర్థుల శిక్షణను తక్షణమే నిలిపివేసి తదుపరి చట్టపరమైన చర్యలకు సిద్ధమవుతున్నట్లు అధికారులు తెలిపారు. సాధారణంగా నకిలీ ధ్రువపత్రాలు సమర్పించిన వారిని పట్టుకునే బాధ్యత పోలీసులదే. కానీ ఇప్పుడు పోలీసు శాఖలోనే ఇలాంటి అక్రమాలు బయటపడటం వ్యవస్థలో ఉన్న లోపాలను ఎత్తి చూపుతోంది. ఈ వ్యవహారం రిక్రూట్‌మెంట్ ప్రక్రియపై అనుమానాలను పెంచుతోంది. శిక్షణ పొందుతున్న కానిస్టేబుళ్లలో ఇంత పెద్ద సంఖ్యలో అక్రమార్కులు ఉన్నారంటే.. ప్రాథమిక ధ్రువపత్రాల పరిశీలనలో ఏ మేరకు జాగ్రత్తలు తీసుకున్నారనే ప్రశ్న తలెత్తుతోంది.

కాగా, గతంలో కూడా పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో అవకతవకలు జరిగాయి. దేశంలో వివిధ రాష్ట్రాల్లో ఇలాంటి ఘటనలు తరచుగా వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. తెలంగాణలోనూ గతంలో నకిలీ సర్టిఫికెట్ల, పరీక్షా పేపర్ల లీకేజీ వంటి కుంభకోణాలు బహిర్గతమయ్యాయి. దీని వల్ల అర్హత లేని వ్యక్తులు కూడా పోలీస్ ఉద్యోగాలు పొందడానికి ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో తాజా ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి దీని వెనుక ఉన్న ముఠాలను గుర్తించాలని సామాన్య ప్రజలు తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇలాంటి అక్రమాలు భవిష్యత్తులో జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని.., నియామక ప్రక్రియలో పారదర్శకతను పెంచాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. తాజాగా ఘటన పోలీసు శాఖ విశ్వసనీయతపై తీవ్ర ప్రభావం చూపుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఫేక్ రాయుళ్లపై కఠిన చర్యలు తీసుకొని ఆ విశ్వసనీయతను కాపాడుకోవాలని సూచిస్తున్నారు.

## తెలంగాణకు భారీ వర్ష సూచన..

**తెలంగాణ:** పలు జిల్లాల్లో అయితే కుండపోత వర్షాలు జనజీవనాన్ని స్తంభింపజేస్తున్నాయి. పలు జిల్లాలకు అలెర్ట్ జారీ చేసింది. ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురుగాలుల వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. నేడు ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, మంచిర్యాల, మేడ్చల్ మల్కాజ్‌గిరి, ములుగు, నిర్మల్, నిజామాబాద్, హైద రాబాద్, జగిత్యాల, భూపాలపల్లి, కరీంనగర్, ఆసిఫాబాద్, పెద్దపల్లి, రంగారెడ్డి, సంగారెడ్డి, వికా రాబాద్, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నాయని తెలిపారు. అత్యధికంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సీతారామపట్నం గ్రామంలో 9.3 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. జగిత్యాల, పెద్దపల్లి, వరంగల్, మహబూబాబాద్, కొత్తగూడెం, మహబూబ్‌నగర్, వనపర్తి, సిద్దిపేట, మెదక్, ములుగు, నాగర్‌కర్నూల్, నారాయణపేట, వికారాబాద్ జిల్లాల్లో కూడా వర్షాలు కురిశాయి.

## గోదావరి వరద ఉధృతి.. పొంచి ఉన్న ముప్పు



**భద్రాచలం:** తెలంగాణలో భారీ వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నది ఉధృతి పెరుగుతోంది. తాజాగా నీటిమట్టం 50.60 అడుగులకు చేరడంతో మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు.. సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాలపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారు.

తెలంగాణతో పాటుగా ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నదిలో వరద ఉధృతి పెరుగుతోంది. గత మూడ్రోజులుగా నదిలో వరద ప్రవాహం భారీగా పెరుగుతోంది. దీంతో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. బుధవారం (ఆగస్టు 20) ఉదయం 6 గంటలకు 42.20 అడుగులుగా ఉన్న గోదావరి నీటిమట్టం.. ఉదయం 8:15 గంటలకు 43 అడుగులకు చేరుకోవడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఆ తర్వాత శ్రీరాంసాగర్, చర్ల తాలిపేరు ప్రాజెక్టుల నుంచి వరద నీరు భారీగా వచ్చి చేరడంతో ప్రవాహం క్రమంగా పెరిగింది.


బుధవారం రాత్రి 11 గంటలకు 48.30 అడుగులు దాటడంతో రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. తాజాగా ఇవాళ ఉదయం 7 గంటల సమయానికి నీటిమట్టం 50.60 అడుగులకు చేరుకుంది. దీంతో మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. మొత్తంగా 12,91,256 క్యూసెక్కుల నీరు దిగువకు వెళ్తోంది. వరద ఉధృతి నేపథ్యంలో అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. వరదనీరు కాలనీల్లోకి చేరకుండా ఉండేందుకు స్లూయిజ్ మోటర్లను నిరంతరం పర్యవేక్షించాల్సిందిగా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. లీకేజీలను అరికట్టేందుకు, నీటిని ఎప్పటికప్పుడు తిరిగి గోదావరిలోకి పంపేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు.

గోదావరి నదిలో వరద పెరుగుతున్న కొద్దీ భద్రాచలం పట్టణంతో పాటు దాని పరిసర ప్రాంతాలకు ముంపు ముప్పు పొంచి ఉంది. ఇరిగేషన్ శాఖ అధికారులు గోదావరి నీటిమట్టం పెరిగే కొద్దీ ఏయే ప్రాంతాలు వరద ప్రభావానికి గురవుతాయో వివరాలను వెల్లడించారు. 43-48 అడుగుల నీటిమట్టం స్థాయిలో భద్రాచలం పట్టణంలో పలు లోతట్టు ప్రాంతాలు వరద ముంపుకు గురవుతాయి. 48-53 అడుగుల నీటిమట్టం స్థాయిలోచర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని 13 గ్రామాలు, భద్రాచలం పట్టణంలో అధిక ప్రాంతాలు ప్రభావితమవుతాయి. 53-58 అడుగుల నీటిమట్టం స్థాయి వరద అత్యంత ప్రమాదకరం. చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం, బూర్గంపాడు, అశ్వాపురం, మణుగూరు, పినపాక మండలాల్లోని మొత్తం 48 గ్రామాలు పూర్తిగా ముంపునకు గురువుతాయి.

కాగా, 1986లో గోదావరికి గరిష్ఠ వరద సంభవించింది. ఆ సమయంలో నీటిమట్టం 75.60 అడుగులు కాగా.. 27.02 లక్షల క్యూసెక్కుల వరద దిగువకు ప్రవహించింది. ఇక 2022 సంవత్సరంలో గోదావరి నీటిమట్టం 71.30 అడుగులకు చేరుకుంది. ఆ సమయంలో 24.43 లక్షల క్యూసెక్కులు ప్రవహించింది.

## ఒకే కుటుంబంలో ఐదుగురి మృతి...

**హైదరాబాద్:** నగరం మియాపూర్ ప్రాంతంలో దారుణం చోటు చేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం కలకలం రేపింది. ఈ దారుణ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృతులను భార్య, భర్త, వారి రెండేళ్ల చిన్నారి, అత్త, మామలుగా పోలీసులు గుర్తించారు. వీరంతా ఒకే కుటుంబానికి చెందినవారని, ఆర్థిక సమస్యలు లేదా కుటుంబ కలహాల కారణంగా ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తు న్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతులది కర్ణాటక రాష్ట్రంగా తెలిసింది. అనిల్, కవిత దంపతులు, వారి కూతురు రెండేళ్ల అప్పు, కవిత తల్లిదండ్రులు లక్ష్మమ్మ, వెంకటయ్య అనుమానాస్పదస్థితిలో మృతి చెందారు. ఘటనా స్థలంలో సూసైడ్ నోట్ ఏమైనా లభించిందా లేదా అనేది పోలీసులు వెల్లడించలేదు. ముందు చిన్నారిని చంపేసి ఆ తర్వాత వీరు విషం తీసుకొని చనిపోయి ఉండొచ్చునని భావిస్తున్నారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నారు. మృతుల పూర్తి వివరాలు, ఘటనకు గల కారణాలు పోస్టుమార్టం నివేదిక, పోలీసుల దర్యాప్తు తర్వాత తెలియనున్నాయి. కాగా, ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపి ంది. ఈ ఘటనపై మృతుడు అనిల్ స్నేహితుడు మహ్మద్ మీడియాతో మాట్లాడాడు. బుధవారం సాయంత్రం తనకు కాల్ చేసి రూమ్ ఛేంజ్ చేస్తున్నట్లు చెప్పినట్లు



వెల్లడించారు. తాను గురువారం ఉదయం వస్తానని చెప్పానని.. అంత లోనే ఈ విషాదం చోటు చేసుకుందని వాపోయాడు. మృతుడు అనిల్ స్వస్థలం అనంతపురం జిల్లాలోని ఓ మారుమూల గ్రామం కాగా.. అత్తమామ లక్ష్మమ్మ, వెంకటయ్యల స్వస్థలం కర్ణాటక అని చెప్పాడు. అసలేం జరిగిందో తెలియటం లేదని.. అందరితోనూ అనిల్ కలుపుగోలుగా ఉండేవాడని మహ్మద్ వెల్లడించాడు. తనకు తెలిసి కుటుంబంలో కలతలు, అప్పులు వంటివి ఏమీ లేవని తెలిపాడు. తాను అమీన్ గూడలో ఉంటానని.. అనిల్ కుటుంబం చనిపోయిన విషయం తనకు స్థానికుల ద్వారా తెలిసిందని వాపోయాడు.

## ఆకాశానికి ధరలు.. ఎకరా రూ.70 కోట్లు



**హైదరాబాద్:** రియల్ ఎస్టేట్ మార్కెట్ రికార్డులతో దుమ్మురేపుతోంది. కేపీహెచ్‌బీలో ఎకరా ఏకంగా 70 కోట్లు పలికింది. హౌసింగ్ బోర్డు వేలం నిర్వహించగా.. ప్రముఖ సంస్థలు పోటీపడి మరీ ఈ స్థలాన్ని దక్కించుకున్నాయి. గోద్రెజ్ ప్రాపర్టీస్ ఎకరా రూ. 70 కోట్ల చొప్పున మొత్తం 7 ఎకరాల 33 గుంటల స్థలాన్ని రూ. 547 కోట్లకు దక్కించుకుంది.

హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ కొత్త రికార్డులను సృష్టించింది. నగరంలో స్థలాలకు ఉన్న విపరీతమైన డిమాండ్‌ను మరోసారి నిరూపించింది. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలోని ఒక స్థలానికి ఎకరాకు ఏకంగా రూ. 70 కోట్లు పలికి, రియల్ ఎస్టేట్ వర్గాలను ఆశ్చర్యపరిచింది. హైటెక్ సిటీకి సమీపంలో ప్రముఖ బహుళ అంతస్తుల భవనాల మధ్య ఉన్న కేపీహెచ్‌బీ 4వ ఫేజ్‌లో 7 ఎకరాల 33 గుంటల స్థలాన్ని తెలంగాణ హౌసింగ్ బోర్డు బుధవారం (ఆగస్టు 20న) ఈ-వేలం నిర్వహించింది.

ఈ స్థలానికి కనీస ధరను ఎకరాకు రూ. 40 కోట్లుగా నిర్ణయించారు. గోద్రెజ్ ప్రాపర్టీస్, అరబిందో రియాల్టీ, ప్రెస్టీజ్ ఎస్టేట్స్ వంటి ప్రముఖ సంస్థలు ఈ వేలంలో పాల్గొన్నాయి. 46 సార్లు ధరను పెంచుతూ హోరాహోరీగా పోటీపడగా.. చివరకు గోద్రెజ్ ప్రాపర్టీస్ ఎకరాకు రూ. 70 కోట్ల చొప్పున మొత్తం రూ. 547 కోట్లకు ఈ స్థలాన్ని దక్కించుకుంది. ఈ ఆదాయాన్ని పేద, మధ్యతరగతి ప్రజల గృహనిర్మాణ పథకాలకు వినియోగిస్తామని హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ వీపీ గౌతమ్ తెలిపారు.

హైదరాబాద్ నగరంలో ఇటీవల కాలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం గణనీయంగా పుంజుకుంది. గతంలో జరిగిన కొన్ని కీలకమైన వేలాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. కోకాపేటలో జరిగిన భూముల వేలంలో ఎకరాకు రూ. 100 కోట్లకు పైగా ధర పలికింది. అలాగే, రాజేంద్రనగర్, శంషాబాద్ వంటి ప్రాంతాల్లో కూడా భూములకు రికార్డు స్థాయి ధరలు నమోదయ్యాయి. ఈ పరిణామాలు నగరంలో ఐటీ, వాణిజ్య కార్యకలాపాల విస్తరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలను సూచిస్తున్నాయి. 'రాజీవ్ స్వగృహ' కార్పొరేషన్‌కు చెందిన అసంపూర్తిగా ఉన్న భవనాలను హౌసింగ్ బోర్డు విక్రయించింది. ఈ లాటరీ ద్వారా ప్రభుత్వానికి మరో రూ. 70.11 కోట్లు ఆదాయం లభించింది. పోచారం టౌన్‌షిప్‌లోని రెండు టవర్లలోని 194 ఫ్లాట్లను, గాజులరామారంలోని ఒక టవర్‌లో 112 ఫ్లాట్లను లాటరీ ద్వారా కేటాయించారు. ఈ ప్రాజెక్టులు ఉద్యోగుల సంఘాలు, ట్రస్టులకు కేటాయించడం ద్వారా ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూరింది. ఈ రెండు వేలంపాటల ద్వారా హౌసింగ్ బోర్డుకు పెద్ద మొత్తంలో నిధులు సమకూరాయి. ఈ నిధులను రాష్ట్రంలోని ప్రజల గృహ అవసరాలను తీర్చడానికి ఉపయోగిస్తామని ప్రభుత్వం తెలిపింది. ఈ రికార్డు ధరలు హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంపై పెట్టుబడిదారులకు ఉన్న విశ్వాసాన్ని మరోసారి నిరూపించాయి.

## హెచ్ఎండీఏ స్థలాల వేలానికి నోటిఫికేషన్..

**హైదరాబాద్:** హెచ్ఎండీఏ పరిధిలోని స్థలాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది. దీంతో మరిన్ని స్థలాలను వేలం వేయాలని సర్కార్ భావిస్తోంది. కోకాపేట, బాచుపల్లిలో హెచ్ఎండీ స్థలాలు ఉండగా.. వాటి వేలానికి తాజాగా నోటిఫికేషన్ విడుదల చేశారు. అత్యధికంగా కోకాపేటలో గజం కనీస ధర రూ. 1.75 లక్షలుగా నిర్ణయించారు. వేలంలో పాల్గొనడానికి డిపాజిట్ మొత్తాలను భారీగా పెంచారు.

హెచ్ఎండీఏ పరిధిలోని స్థలాలు, ప్లాట్ల విక్రయానికి ప్రజల నుంచి అనుహ్య స్పందన వస్తోంది. ప్రభుత్వం నిర్ణయించిన కనీస ధరల కంటే రికార్డు స్థాయికి భూముల ధరలు పలుకుతున్నాయి. ఇప్పటికే నగరవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో హెచ్ఎండీఏ స్థలాలను వేలం వేసింది. తాజాగా.. హెచ్ఎండీఏ పరిధిలో ఖాళీగా ఉన్న ప్లాట్లు, ప్రభుత్వ స్థలాల విక్రయానికి సంబంధించి ఆన్‌లైన్ నోటిఫికేషన్ విడుదల అయింది. ఈ వేలం ద్వారా గరిష్ట ఆదాయాన్ని రాబట్టడమే లక్ష్యంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

రియల్ ఎస్టేట్ రంగంలో హాట్ స్పాట్‌గా మారిన కోకాపేటలో చదరపు గజం కనీస ధరను రూ. 1.75 లక్షలుగా నిర్ణయించారు. గతంలో ఇదే ప్రాంతంలో చదరపు గజం కనీస ధర రూ. 65 వేలు ఉండేది. గతంలో కోకాపేటలో జరిగిన ఒక వేలంలో ఒక స్థిరాస్తి సంస్థ ఎకరం భూమిని రూ. 100 కోట్లకు దక్కించుకోవడం అప్పట్లో సంచలనం సృష్టించింది. కోకాపేటలోని సర్వే నం. 144లో ప్రభుత్వానికి 8,591 చదరపు గజాల భూమి ఉంది. ప్రభుత్వం నిర్ణయించిన కనీస ధర ప్రకారం ఈ భూమి విలువ రూ. 150 కోట్లు దాటుతుండగా.. ఆన్‌లైన్ వేలంలో దీని ధర ఎంతకు చేరుతుందోనని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక బాచుపల్లిలో హెచ్ఎండీఏకు ఉన్న స్థలాన్ని గజానికి రూ.70 వేల చొప్పున ఆప్‌సెట్ కనీస ధరలను ఫిక్స్ చేశారు. గతంలో జరిగిన వేలంలో జరిగిన కొన్ని సంఘటనల నుంచి హెచ్ఎండీఏ పాఠాలు నేర్చుకుంది. గతంలో మోకిల ప్లాట్ల వేలంలో చాలా మంది రూ. లక్ష డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొన్నారు. కొందరు వేలంపాటదారులు ధరలను భారీగా పెంచిన తర్వాత చెల్లింపులు చేయడంలో విఫలమయ్యారు. ఇలా చేయటం వెనుక వారి లక్ష్యం, సమీపంలోని తమ స్థలాల ధరలు పెంచుకోవడమేనని అధికారులు గుర్తించారు. ఈ అనుభవం దృష్ట్యా.. హెచ్ఎండీఏ అప్రమత్తమైంది. తాజాగా వేలంలో డిపాజిట్ మొత్తాలను భారీగా పెంచింది. ఉదాహరణకు.. కోకాపేటలోని 8,591 చదరపు గజాల స్థలాన్ని వేలంలో దక్కించుకోవాలంటే రూ.



5 కోట్లు డిపాజిట్ చేయాల్సి ఉంటుంది.

హైదరాబాద్‌లో పెరుగుతున్న రియల్ ఎస్టేట్ డిమాండ్‌ను ఈ వేలం పాటలు బహిర్గతం చేస్తున్నాయి. నగరంలో ఐటీ, ఇతర వాణిజ్య రంగాలు వేగంగా విస్తరించడం, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి కారణాల వల్ల భూముల ధరలు విపరీతంగా పెరిగాయి. ఈ వేలంపాటలు ప్రభుత్వానికి భారీగా ఆదాయాన్ని సమకూర్చడమే కాకుండా, నగర అభివృద్ధికి కూడా దోహదం చేస్తున్నాయి. ఈ ధోరణి భవిష్యత్తులో కూడా కొనసాగుతుందని రియల్ ఎస్టేట్ రంగంలోని నిపుణులు అంచనా వేస్తున్నారు.



## ఇన్సూరెన్స్ డబ్బుల కోసం.. తల్లిని చంపిన కొడుకు..

**నిజామాబాద్:** జిల్లాలో ఒక హృదయ విదారక సంఘటన వెలుగులోకి వచ్చింది. తాండూరు గ్రామంలో చాకలి జమున అనే మహిళను ఆమె కుమారుడు రాజు దారుణంగా హత్య చేశాడు. ఆస్తి కోసం కన్నతల్లిని చంపిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ప్రమాద బీమా డబ్బు కోసమే రాజు ఈ ఘాతుకానికి ఒడిగట్టాడని పోలీసులు తెలిపారు. ఈ కేసును పోలీసులు తిరిగి దర్యాప్తు చేస్తున్నారు.

ఈ లోకంలో తల్లి ప్రేమకు ఏదీ సాటి రాదు. తన పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం నిరంతరం తపిస్తుంది. రక్తమాంసాలను పంచి కంటికి రెప్పలా కాపాడుతుంది. పిల్లలపై ఈగ వాలినా తట్టుకోలేదు. కానీ నేటి సమాజంలో కొందరు పుత్రరత్నాలు తల్లి ప్రేమకు వెలకడుతున్నారు. వారి పట్ల నిర్దయగా ఉంటూ అనాథశ్రమాల్లో వదిలేస్తున్నారు. ఇంకొందరైతే వారిని కర్కషంగా కడతేరుస్తున్నారు. తాజాగా.. ఓ తల్లిని కన్నకొడుకే దారుణంగా కడతేర్చిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రమాద బీమా సొమ్ము కోసం తల్లిని చంపేశాడో దుర్మార్గుడు. నిజామాబాద్ జిల్లా నాగిరెడ్డిపేట్ మండలం తాండూరు గ్రామంలో ఈ దారుణం చోటు చేసుకుంది.

తాండూరు గ్రామానికి చెందిన చాకలి జమున (46) అనే మహిళ గత జనవరి 9న అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. పోలీసులు ఆమె ప్రమాదవశాత్తు ఇంట్లో కిందపడి మరణించినట్లు కేసు నమోదు చేశారు. అయితే ఆరు నెలల తర్వాత ఆమె కుమారుడు చాకలి రాజు (28) మరో హత్యాయత్నం కేసులో పోలీసులకు పట్టుబడ్డాడు. విచారణలో భాగంగా.. పోలీసులు రాజును ప్రశ్నించగా తన తల్లి మరణానికి సంబంధించిన అసలు విషయం వెలుగులోకి వచ్చింది.

రాజు ప్రవర్తన సరిగా లేదని, అది మార్చుకోవాలని తల్లి జమున పలుమార్లు అతడిని హెచ్చరించింది. తల్లి మాటలు వినని రాజు, ఆమెపై కోపాన్ని పెంచుకున్నాడు. ఇదే సమయంలో జమున పేరిట వివిధ బీమా సంస్థల్లో సుమారు రూ. 80 లక్షల ప్రమాద బీమా ఉందని తెలుసుకున్న రాజు ఆ డబ్బుపై ఆశ పెంచుకున్నాడు. తల్లి చనిపోతేనే ఆ సొమ్ము దక్కుతుందని భావించిన దుర్మార్గుడు.. జనవరి 9న జమున తలపై బండరాళ్లతో బలంగా కొట్టి చంపాడు. అప్పుడు అది ప్రమాదవశాత్తు జరిగిన మరణంగా పోలీసులను నమ్మించాడు.

తాజాగా హత్యాయత్నం కేసు విచారణ సమయంలో రాజు తన తల్లిని తానే బండరాళ్లతో కొట్టి చంపినట్లు నేరాన్ని ఒప్పుకున్నాడు. రాజు వాంగ్మూలంతో పోలీసులు జమున కేసును తిరిగి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటన సమాజంలో మానవ సంబం ధాలు ఎంతలా దిగజారాయో చూపిస్తోంది. డబ్బు, ఆస్తుల కోసం తల్లిదండ్రులను హత్య చేయడం వంటి నేరాలు పెరగడం ఆందోళన కలిగించే విషయం. తల్లిదండ్రుల ప్రేమకు ప్రతిఫలంగా ఇలాంటి దారుణాలు చేయడం మానవత్వానికే మచ్చ.

## ఆర్టీసీ బస్సు ప్రయాణికులకు గుడ్‌న్యూస్..




**హైదరాబాద్:** మమహాలక్ష్మీ ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి వచ్చిన తర్వాత ఆర్టీసీ బస్సుల్లో రద్దీ విపరీతంగా పెరిగింది. మహిళా ప్రయాణికుల సంఖ్య పెరగటంతో కొన్ని బస్సుల్లో కాలు పెట్టేందుకు కూడా జాగా ఉండటం లేదు. హైదరాబాద్ నగరంలో అయితే కూర్చోవటం దేవుడెరుగు.. కనీసం నిలబడే పరిస్థితి కూడా లేదు. ఈ నేపథ్యంలో తెలంగాణ ఆర్టీసీ యాజమాన్యం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది చివరికల్లా మరో 235 ఎలక్ట్రిక్ బస్సులను రోడ్ల మీదకు తీసుకురావాలని గ్రేటర్ ఆర్టీసీ భావిస్తోంది. ప్రస్తుతం నగరంలో 265 ఎలక్ట్రిక్ బస్సులు వివిధ మార్గాల్లో నడుస్తున్నాయి. వీటిలో 80 శాతం ఆక్యుపెన్సీ నమోదవడం ఆర్టీసీకి ప్రోత్సాహకరంగా ఉంది.

ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో.. వాటికి అవసరమైన ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను కూడా ఆర్టీసీ విస్తరిస్తోంది. ప్రస్తుతం కంటోన్మెంట్, హెచ్‌సీయూ, మియాపూర్ డిపోల్లో ఛార్జింగ్ యూనిట్లు అందుబాటులో ఉన్నాయి. తాజాగా.. రాణిగంజ్, హయత్‌నగర్ డిపోల్లో రూ. 9 కోట్లతో కొత్త ఛార్జింగ్ యూనిట్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే హయత్‌నగర్ డిపో నుంచి 55 బస్సులు తిరుగుతుండగా.. అదనంగా మరో 55 బస్సులను కూడా ఇక్కడి నుంచే నడపాలని ఆర్టీసీ యోచిస్తోంది. రాణీగంజ్ డిపోలో పనులు పూర్తయిన తర్వాత అక్కడ 100 బస్సులను నడపాలని ప్రణాళికలు రూపొందించింది. భవిష్యత్తులో కూకట్‌పల్లిలో కూడా మరో ఛార్జింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ నిర్ణయించింది.

ప్రస్తుతం డీజిల్ బస్సులకు కిలోమీటరుకు రూ. 20 వరకు ఖర్చు అవుతుండగా.. ఎలక్ట్రిక్ బస్సులకు కేవలం రూ. 8 మాత్రమే ఖర్చవుతోంది. ఈ వ్యత్యాసం ఆర్టీసీ ఆదాయాన్ని గణనీయంగా పెంచడంలో సహాయపడుతుంది. పర్యావరణ పరిరక్షణతో పాటు, ఆర్థికంగా కూడా లాభదాయకంగా ఉండటం వల్ల ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులకు ప్రాధాన్యత ఇస్తోంది. ఈ కొత్త బస్సులు అందుబాటులోకి వస్తే ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా హాయిగా కూర్చొని ప్రయాణం చేసే వీలుంటుంది.

# సినీ కార్మికుల సమ్మె... సీఎం ఆదేశాలతో...

తెలంగాణలో సినీ కార్మికుల సమ్మె 17వ రోజుకు చేరుకుంది. కార్మికుల సమస్యలపై ఇంకా ఎటువంటి నిర్ణయం రాకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుంది. హైదరాబాద్‌ను సినిమా హబ్‌గా తీర్చిదిద్దే యోచనలో ఈ సమ్మె అడ్డంకిగా మారిందని అధికారులు భావిస్తున్నారు. తెలుగు సినిమాలతో పాటు ఇతర భాషా చిత్రాల షూటింగ్‌లు నిలిచిపోవడంతో పరిస్థితి సీరియస్‌గా మారింది. సీఎం ఆదేశాలతో ఇప్పటికే ఉన్నతాధికారులు ఫిలిం ఛాంబర్ ప్రతినిధులతో చర్చించారు.

చిత్ర పరిశ్రమలో ఫిల్మ్ వర్కర్స్ ఫెడరేషన్ సమ్మెపై హైడ్రామా కొనసాగుతోంది. 17 రోజులుగా కొనసాగుతోన్న సమ్మె కారణంగా షూటింగులు పూర్తిగా నిలిచిపోయాయి. 30 శాతం వేతనాలు పెంచాలని కార్మికులు, ఇప్పటికే తీవ్ర నష్టాల్లో ఉన్న తాము అంత పెంచలేమని నిర్మాతలు ఎవరి వాదన వారు వినిపిస్తున్నారు. ఈ సమస్యని పరిష్కరించేందుకు కార్మికులు, నిర్మాతలు ఇప్పటికే చాలాసార్లు సమావేశమైనా ఎలాంటి పరిష్కారం దొరకలేదు. చివరికి మెగాస్టార్ చిరంజీవి రంగంలోకి దిగినా పరిస్థితిలో మార్పు కనిపించడం లేదు. ఇలాంటప్పుడు దాసరి నారాయణరావు ఉంటే ఇలాంటి సమస్యలు వచ్చేవి కావని చాలామంది అభిప్రాయపడుతున్నారు.

అసలు ఈ సమ్మె ఎన్నాళ్లు కొనసాగుతుంది.. పరిష్కారం దొరుకుతుందాం.. లేదా అన్న సందిగ్ధత నెలకొన్న వేళ తెలంగాణ



ప్రభుత్వం రంగంలోకి దిగింది. ఫిల్మ్ ఛాంబర్, ఫెడరేషన్ నాయకులతో చర్చించి సమస్యకు పరిష్కారం చూపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఉన్నతాధికారులకు ఆదేశించారు. గత రెండు వారాలుగా కొనసాగుతోన్న ఈ సమ్మె రాష్ట్ర సినిమా పాలసీపై తీవ్ర ప్రభావం చూపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌ని సినిమా హబ్‌గా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ ఆలోచనకు సినీ కార్మికుల సమ్మె పెద్ద అడ్డంకిగా మారిందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లుగా తెలుస్తోంది.

కార్మికుల సమ్మెతో హైదరాబాద్‌లో తెలుగు సినిమాలతో పాటు ఇతర భాషల చిత్రాల షూటింగులు కూడా నిలిచిపోయాయి. ఈ క్రమంలోనే అప్రమత్తమైన రాష్ట్ర ప్రభుత్వం వీలైనంత త్వరగా సమ్మెకు ఫుల్‌స్టాప్ పెట్టేలా రంగంలోకి దిగింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో అధికారులు ఫిల్మ్ ఛాంబర్ ప్రతినిధులతో ఇప్పటికే చర్చలు జరిపారు. అలాగే ఫెడరేషన్ నాయకులతో డీజీపీ చర్చలు జరపనున్నారు. మరోవైపు ఈరోజు సాయంత్రం 3 గంటలకు నిర్మాతలతో, 4 గంటలకు ఫెడరేషన్ నాయకులతో ఫిల్మ్ ఛాంబర్ చర్చలు నిర్వహించనుంది. తెలంగాణ ప్రభుత్వం జోక్యం చేసుకోవడంతో ఈ సమస్యకు త్వరలోనే ఎండ్ కార్డ్ పడే అవకాశం ఉందని అంటున్నారు. మరోవైపు కార్మికుల వేతనాల పెంపుపై ఫిలిం ఫెడరేషన్‌కి ఫిల్మ్ ఛాంబర్ లేఖ రాసింది. నాలుగు షరతులతో పాటు పర్సంటేజీ విధానాన్ని అందులో వివరించారు. అయితే నిర్మాతలు పెట్టిన షరతులకు కార్మికుల సంఘం ఒప్పుకుంటుందా? లేదా? అనే విషయంపై క్లారిటీ రావాల్సింది.



## త్వరలోనే సెట్స్ మీదికి 'దేవర 2'!

'ఆర్‌ఆర్‌ఆర్'తో గ్లోబల్ ఇమేజ్ తెచ్చుకున్న యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఆ తర్వాత 'దేవర'తో మరో బ్లాక్‌బస్టర్ అందుకున్న సంగతి తెలిసిందే. కొరటాల శివ డైరెక్షన్లో వచ్చిన ఈ చిత్రం ఎన్టీఆర్ ఇమేజ్‌ని మరింత పెంచిందనే చెప్పాలి. అంతకుముందు 'ఆచార్య' డిజాస్టర్‌తో కావడంతో ఎన్నో అవమానాలు పడ్డ కొరటాల శివ అన్నీ తానై 'దేవర'తో తన పవరేంటో మరోసారి నిరూపించుకున్నాడు. కొరటాలతో సినిమా వద్దని ఫ్యాన్స్ చెప్పినా వినకుండా ఎన్టీఆర్ ధైర్యంగా ముందడుగేసి హిట్టు కొట్టాడు. 'దేవర'కి పార్ట్ 2 ఉంటుందని మేకర్స్ ఎప్పుడో ప్రకటించారు. దీంతో కథలో భాగంగా సెకండ్ పార్ట్‌లో ఏమవుతుందో తెలుసుకోవడానికి ప్రేక్షకులు కూడా చాలా ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. అయితే ఫస్ట్ పార్ట్ రిలీజై ఏడాది కావొస్తు న్నా సెకండ్ పార్ట్ ఇంకా సెట్స్ వెళ్లకపోవడంతో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల కొరటాల శివ.. హీరో అక్కినేని నాగచైతన్యతో భేటీ కావడంతో వీరిద్దరు కలిసి సినిమా చేయబోతున్నారని ప్రచారం జరిగింది. అటు ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ డైరెక్షన్లో ఓ చిత్రంలో నటిస్తుండగా, దాని తర్వాత త్రివిక్రమ్ శ్రీనివాస్ మైథలాజికల్ డ్రామా చేసేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేశాడు. హీరో, డైరెక్టర్ తమ తమ ప్రాజెక్టులతో బిజీగా ఉండటంతో ' దేవర 2 ' అటకెక్కినట్లేనని ప్రచారం జోరందు కుంది. 'దేవర 2' నిలిచిపోయిందన్న ప్రచార మంతా ఫేక్ అని తెలుస్తోంది. 'దేవర 2' కథ ఇప్పటికే లాక్ అయిందని, ప్రశాంత్ నీల్‌తో ప్రాజెక్టు పూర్తికాగానే ఎన్టీఆర్ ఈ యూనిట్‌తో చేరనున్నాడని తెలుస్తోంది. కొరటాల శివ దీనికి సంబంధించి ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నారట. ఈ మూవీని ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌తో పాటు కొరటాల శివ స్నేహితుడికి చెందిన యువ సుధా ఆర్ట్స్ బ్యానర్ మీద సంయుక్తంగా నిర్మించబోతు న్నారు. ఎన్టీఆర్ 'దేవర 2' పూర్తయ్యాకే త్రివిక్రమ్, నెల్సన్ దిలీప్ కుమార్‌తో సినిమాలు చేస్తాడని తెలుస్తోంది. మొత్తానికి 'దేవర 2' ఆగిపోలేదన్న వార్త ఎన్టీఆర్ ఫ్యాన్స్‌కి కిక్ ఇస్తోంది.

# ప్రేమకి అర్థం చెప్పే కథ




షార్ట్ ఫిలిమ్స్ ద్వారా గుర్తింపు తెచ్చుకొని, సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టిన యువ దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టి. 'మధురం' అనే ఇండిపెండెంట్ మూవీతో టాలీవుడ్ కు పరిచయమయ్యాడు. ఆ తర్వాత 'మను' అనే చిత్రాన్ని తెరకెక్కించి అందరి దృష్టిని ఆకర్షించాడు. రీసెంట్ గా '8 వసంతాలు' సినిమాతో ప్రేక్షకులను పలకరించాడు. థియేటర్లలో పెద్దగా ఆడని ఈ చిత్రానికి విమర్శకుల ప్రశంసలు దక్కాయి. ఓటీటీలోకి వచ్చిన తర్వాత ఈ సినిమా జనాలకు బాగా రీచ్ అయింది. దర్శకుడి రాబోయే సినిమా ఏంటనేది ఇంకా క్లారిటీ రాలేదు. అయితే ఫణీంద్ర ఇప్పుడు నాగార్జునతో సినిమా చేయాలని కోరుకుంటున్నాడు. (నేనే హీరో.. నేనే విలన్.. సైమన్‌గా నాగార్జున.. విక్రమ్‌గా ఎన్టీఆర్)

ఫణీంద్ర రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, కింగ్ నాగార్జునతో వర్క్ చేయాలనే తన మనసులోని కోరికను బయటపెట్టాడు. అది కూడా ఓ ప్రేమకథ చేయాలని అనుకుంటున్నట్లు చెప్పాడు. "నాగార్జునతో లవ్ కాన్సెప్ట్ మీద ఒక సినిమా తీయాలనుకుంటున్నాను. ప్రేమ కథను ప్రేక్షకులకు చెప్పడానికి ఆయనే సరైన వ్యక్తి. ఈ సినిమాలో హీరో జర్నీలో ప్రేమంటే ఏంటి? ఎలా ప్రేమించాలి? వంటి విషయాలను నేటి తరానికి వివరిస్తారు" అని ఫణీంద్ర నర్సెట్టి పేర్కొన్నాడు.

నాగ్ తన కెరీర్ లో ఎన్నో లవ్ సినిమాలు, రొమాంటిక్ డ్రామాలలో నటించారు. ఆయన్ని మన్మథుడిగా, గ్రీకు వీరుడిగా మార్చింది ప్రేమ కథా చిత్రాలే. అలాంటి ఇమేజ్ ఉన్న స్టార్ హీరోతో ఒక మంచి లవ్ స్టోరీ చెబితే ప్రేక్షకులకు కనెక్ట్ అవుతుందని ఫణీంద్ర భావిస్తున్నారు. ఫణీంద్ర తన సినిమాల్లో ప్రేమను ఎంతో పొయెటిక్ గా తెర మీద ఆవిష్కరిస్తుంటారు. నాగ్ గతంలో 'మజ్ను' 'గీతాంజలి' 'నిన్నేపెళ్లాడుతా' వంటి లవ్ స్టోరీల్లో నటించారు. ఇప్పుడు నాగార్జున, నర్సెట్టి ఫణీంద్ర కలిసి సినిమా చేస్తే మాత్రం ఒక కొత్త సినిమా తయారయ్యే అవకాశం ఉంటుంది.

అందులోనూ నాగార్జున ఈ మధ్య కాలంలో డిఫరెంట్ స్క్రిప్ట్స్ ట్రై చేస్తున్నారు. ఒకదానితో ఒకటి సంబంధం లేకుండా కథలు ఎంచుకుంటున్నారు. 'కుబేర' సినిమాలో గ్రే షేడ్స్ ఉన్న పాత్రలో నటించిన ఆయన, 'కూలీ' మూవీలో విలన్ గా అలరించారు. ప్రస్తుతం 'కింగ్ 100' కోసం రెడీ అవుతున్నారు. ల్యాండ్ మార్క్ మూవీని కూడా కేవలం ఒక్క సినిమా చేసిన అనుభవమున్న దర్శకుడి చేతిలో పెడుతున్నారు. దీన్ని బట్టి కథ నచ్చితే చాలు, డైరెక్టర్ ఎవరనేది చూడకుండా, అభిమానుల అభిప్రాయాలను కూడా పట్టించుకోకుండా.. నాగ్ సినిమా చేయడానికి సిద్ధపడతారనేది అర్థమవుతోంది. ఒకవేళ ఫణీంద్ర నర్సెట్టి స్టోరీ ఆయనకు కనుక నచ్చితే, గ్రీన్ సిగ్నల్ ఇవ్వడానికి ఏమాత్రం వెనకాడరు. మరి త్వరలోనే ఈ కాంబో సెట్ అవుతుందేమో చూడాలి.



# బోల్డ్ సీన్స్‌తో నా కెరీర్ మారిపోయింది..



తమన్నా తన లైఫ్‌స్టైల్ మరియు కెరీర్ గురించి తాజా ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు వెల్లడించింది. నో కిస్ పాలసీ పెట్టుకోవడం వల్ల కెరీర్‌లో ఎన్నో అవకాశాలు కోల్పోయాయని చెప్పింది. బోల్డ్ పాత్రలు పోషించడం మొదలుపెట్టాక అవకాశాలు పెరిగాయని.. మార్పుతో మనం కూడా మారకపోతే ఇండస్ట్రీలో ఎదగలేదమని వెల్లడించింది. తమన్నా కామెంట్స్ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి.

సినిమా అనేది గ్లామర్ ప్రపంచం. ఇక్కడ హీరోయిన్ కావాలంటే అందాలు ప్రదర్శించాల్సిందే. గ్లామర్‌తో పాటు ప్రతిభ, అదృష్టం కలిసొస్తే స్టార్ హీరోయిన్ అయిపోతారు. కేవలం గ్లామర్‌నే నమ్ముకుంటే మాత్రం ఒకట్రెండు సినిమాలకే పరిమితం కావాల్సి ఉంటుంది. అయితే గ్లామర్ చూపించకుండానే సావిత్రి, సౌందర్య లాంటి వారు స్టార్ హీరోయిన్లు అయ్యారు. కానీ అందరి విషయంలోనూ అలా జరగదు. నేటితరం ప్రేక్షకులతో 'మహానటి' అని పిలిపించుకున్న కీర్తి సురేష్ కూడా తొలినాళ్లలో పద్ధతిగా కనిపించేది. అయితే ఇతర హీరోయిన్లతో పోటీని తట్టుకుని అవకాశాలు దక్కించుకోవాలంటే అందాల ప్రదర్శన చేయాల్సిందేనని ఆలస్యంగా తెలుసుకుని ఇప్పుడు రెచ్చిపోతోంది.

ఈ నేపథ్యంలోనే మిల్కీ బ్యూటీ గురించి కూడా చెప్పుకోవాలి. తొలినాళ్లలో అమాయక మొహంతో పాలలాంటి శరీరంతో లేలేత పరువాలతో ఎంతో క్యూట్‌గా కనిపించేంది తమన్నా భాటియా . సుమారు 20 ఏళ్లుగా ఇండస్ట్రీలో కొనసాగుతోన్న ఆమె కెరీర్ తొలినాళ్లలో చాలా పద్ధతిగా కనిపించేది. అయితే ఛాన్సులు తగ్గిపోవడంతో రూటు మార్చి గ్లామర్ డాల్ అవతారమెత్తింది. సౌత్ నుంచి నార్త్ వరకు ఐటెమ్ సాంగ్స్‌తో దుమ్ముదులిపేస్తోంది. అంతేకాదు ఘాటు రొమాన్స్, లిప్‌లాక్‌లతో వెండితెరకే వేడి పుట్టిస్తోంది. అంతేకాకుండా హాట్ హాట్ ఫోటోషూట్‌లతో సోషల్‌మీడియాలో వైరల్ అవుతుంటుంది. ఆమె నడుముకే సెపరేట్ ఫ్యాన్స్ బేస్ ఉందంటే అతిశయోక్తి కాదేమో. అయితే తాను ఇలా మారడానికి గల కారణాలను తాజాగా ఓ ఇంటర్వ్యూలో షేర్ చేసుకుంది తమన్నా.

'కెరీర్ మొదట్లో నాకు నేనే కొన్ని కండిషన్లు పెట్టుకోవడంతో మంచి పాత్రలు మిస్ అయ్యాను. చాన్నాళ్లు నో కిస్ పాలసీని కఠినంగా పాటించాను. అయితే హీరోయిన్‌గా అవకాశాలు ఎప్పుడైతే తగ్గాయో ఆ పాలసీకి గుడ్ చెప్పేసి గ్లామర్ రోల్స్ చేయడం ప్రారంభించా. అదే నా కెరీర్‌కి టర్నింగ్ పాయింట్. నన్ను నేను మార్చుకోకపోతే సినీ ఇండస్ట్రీ నుంచి ఎప్పుడో వెళ్లిపోయేదాన్ని. మార్పుని ఆహ్వానిస్తే ఎక్కడైనా నెగ్గుకురాగలం' అని చెప్పుకొచ్చింది తమన్నా. 'నేను ఎప్పటి నుంచో కసరత్తులు చేస్తున్నా. శరీరం ఏది చెబుతుందో అదే నేను చేస్తా. అలసటగా ఉన్నా, నిద్ర సరిగ్గా లేకపోయినా వర్కౌట్లు మానేసి రెస్ట్ తీసుకుంటా. ఏదీ బలవంతంగా చేయను. ప్రశాంతమైన ప్రదేశాలు సందర్శించడం, దేవాలయాలకు వెళ్లడం ఇష్టం. ఇటీవలే కాశీకి వెళ్లొచ్చా. ఆ నగరంలోని ఆధ్యాత్మిక వాతావరణం నా మనసుని ఎంతగానో ఆకట్టుకుంది' అని తన వ్యక్తిగత విషయాల్ని కూడా షేర్ చేసుకుంది.

# ఇంకెన్నాళ్లీ వాయిదాల పర్వం

ఇటీవల కాలంలో తెలుగులో భారీ సినిమాలన్నీ వాయిదాల పర్వం కొనసాగిస్తున్నాయి. అనుకున్న టైమ్‌కి షూటింగ్ పూర్తికాకపోవడం, పోస్ట్ ప్రొడక్షన్ పనుల ఆలస్యంతో ఎన్నో సినిమాలు పోస్ట్‌పోన్ అవుతూ ఫ్యాన్స్ సహనానికి పరీక్ష పెడుతున్నాయి. ఇక విశ్వంభర, ది రాజా సాబ్ చిత్రాలు కూడా పలుమార్లు వాయిదా పడ్డాయి. అనుష్క, క్రిష్ కాంబినేషన్లో యూవీ క్రియేషన్స్ తెరకెక్కించిన 'ఘాటి' చిత్రం కూడా పలుమార్లు వాయిదా పడి సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. తాజాగా మరో భారీ చిత్రం వాయిదా పడినట్లు ప్రచారం జరుగుతోంది. 'హనుమాన్'తో పాన్ ఇండియా హీరోగా మారిన సంగతి తెలిసిందే. తాజాగా అతడి నుంచి వస్తోన్న చిత్రం ' మిరాయ్ '.

పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తోన్న ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్నాడు. 'హనుమాన్'లో దైవ శక్తులు కలిగిన యువకుడిగా మెప్పించిన తేజ.. ఇందులో అద్భుతమైన శక్తులున్న యోధుడిగా కనిపించనున్నాడు. మంచు మనోజ్ విలన్‌గా నటిస్తుండటం విశేషం. ఇటీవల విడుదల చేసిన టీజర్‌కి అద్భుతమైన రెస్పాన్స్ రావడంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 5న 2డీ, 3డీ ఫార్మాట్లలో మొత్తం 8 భాషల్లో ఈ చిత్రం విడుదల చేయనున్నట్లు మేకర్స్ గతంలోనే ప్రకటించారు. తాజాగా వినిపిస్తోన్న వార్తల ప్రకారం... 'మిరాయ్' సెప్టెంబర్ 5న విడుదల కావడం కష్టమేనట. ఇప్పటికే అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈ చిత్రం రిలీజ్‌కి దగ్గర పడుతున్నా యూనిట్ నుంచి ఎలాంటి అలికిడి లేకపోవడంతో వాయిదా ఖాయమంటున్నారు. 'మిరాయ్' చిత్రం ఇప్పటికే రెండుసార్లు వాయిదా పడుతూ సెప్టెంబర్ 5ని రిలీజ్ డేట్ లాక్ చేసుకుంది. దీంతో ఈ చిత్రాన్ని ఎప్పుడెప్పుడు చూద్దామా అని ఎదురుచూస్తోన్న ప్రేక్షకులకి ఈసారి కూడా నిరాశ తప్పేలా లేదని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి. ఈ మధ్యకాలంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌కి ఏదీ కలిసి రావడం లేదు. వరుస ఫ్లాపులతో నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారన్న టాక్ కూడా వినిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే 'మిరాయ్'తో ఆయన కష్టాలన్నీ గట్టెక్కేస్తాయని అనుకుంటుండగా రిలీజ్ వాయిదా అన్న వార్త కలకలం రేపుతోంది. దీనిపై మేకర్స్ క్లారిటీ ఇవ్వాల్సి ఉంది. ఒకవేళ సెప్టెంబర్ 5న రిలీజ్ వాయిదా పడితే సెప్టెంబర్ 12న లేదా దీపావళి కానుకగా అక్టోబర్‌లో రిలీజ్ చేసే అవకాశాలున్నాయని అంటున్నారు. సెప్టెంబర్ 5న 'మిరాయ్'తో పాటు అనుష్క నటించిన 'ఘాటి' కూడా రిలీజ్ కానుంది. ఈ చిత్రం కూడా పలుమార్లు వాయిదా పడి చివరికి ఆ డేట్ లాక్ చేసుకుంది.

# చేతులెత్తేసిన ఏఎం రత్నం..



పవన్ కళ్యాణ్ హీరోగా వచ్చిన హరి హర వీరమల్లు బాక్సాఫీస్ వద్ద ఫెయిల్ అవ్వడంతో దాదాపు 55-60 కోట్ల వరకు నష్టం వచ్చినట్టు సమాచారం. దీంతో నిర్మాత ఏఎం రత్నం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వేళ బయ్యర్లు మరో డిమాండ్ చేశారు. కనీసం జీఎస్‌టీ అయినా ఇప్పించాలని రత్నాన్ని కోరగా, ఆయన "నాకు సంబంధం లేదు, ఇప్పటికే నేను నష్టపోయాను" అంటూ చేతులెత్తేశారట. దీంతో బయ్యర్లు ఫిల్మ్ ఛాంబర్‌ను ఆశ్రయించి, కనీసం పవన్ కళ్యాణ్‌తో తమను కలిపించాలని కోరారు. మూలిగే నక్క మీద తాటికాయ పడినట్లు అన్న చందంగా మారింది నిర్మాత ఏఎం రత్నం . అసలే ' హరిహర వీరమల్లు ' డిజాస్టర్‌తో భారీగా నష్టపోయిన ఆయనకు ఇప్పుడు మరో సమస్య ఎదురైంది. సుమారు ఐదేళ్లపాటు సెట్స్ మీదున్న ఈ చిత్రం ఎన్నో వ్యయ ప్రయాసలు పడి ఎట్టకేలకు జులై 24న ప్రేక్షకుల ముందుకొచ్చింది. వారం తిరిగేసరికే థియేటర్ల నుంచి కనుమరుగై నిర్మాతకు, బయ్యర్లకు తీవ్ర నష్టాలు తెచ్చిపెట్టింది. మొత్తంగా ఈ చిత్రానికి సుమారు రూ.60 కోట్ల వరకు నష్టాలు వచ్చినట్లు తెలుస్తోంది. అసలే తీవ్ర నష్టాలతో ఏఎం రత్నం ఢీలా పడిపోగా ఇప్పుడు ఆయనకు మరో చిక్కు వచ్చి పడింది.

ఈ చిత్రం ద్వారా తీవ్రంగా నష్టపోయిన బయ్యర్లు కనీసం జీఎస్టీ అయినా చెల్లించాలని నిర్మాత ఏఎం రత్నానికి రిక్వెస్ట్ చేసినట్లు సమాచారం. అయితే ఇప్పటికే భారీ నష్టాలతో కుదేలైపోయిన రత్నం వారి డిమాండ్‌ని తిరస్కరించారట. ఇప్పటికే తాను పూర్తిగా మునిగిపోయానని, తన దగ్గర డబ్బుల్లేవని చెప్పారట. సినిమా నష్టంతో, లాభంతో తనకు సంబంధం లేదన్నట్లుగా మాట్లాడారట. దీంతో షాకైన బయ్యర్లు దీనిపై న్యాయపోరాటం చేయాలని నిర్ణయించుకున్నారు ఒకవేళ బయ్యర్లు కోరుతున్నట్లుగా జీఎస్టీ చెల్లించాల్సి వస్తే సుమారు రూ.12 నుంచి రూ.15 కోట్ల వరకు ఇవ్వాల్సి ఉంటుందట. ఈ నేపథ్యంలోనే తమకు న్యాయం చేయాలని బయ్యర్లు ఫిల్మ్ ఛాంబర్ కి ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. దీంతో స్పందించిన ఫిల్మ్ ఛాంబర్ ప్రతినిధులు పవన్ కళ్యాణ్‌తో మాట్లాడతామని హామీ ఇచ్చారట. ఏఎం రత్నం పూర్తిగా చేతులెత్తేయడంతో ఈ వివాదం ఇప్పుడు పవన్ కోర్టులోకి చేరింది. తీవ్రంగా నష్టపోయిన బయ్యర్లను ఎవరు ఆదుకుంటారన్నది చర్చనీయాంశంగా మారింది.

థియేటర్లలో ఫెయిల్ అయిన ఈ చిత్రం తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది. ఆగస్టు 20 నుంచి అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. అయితే థియేటర్లలో నాసిరకంగా అనిపించిన వీఎఫ్‌ఎక్స్‌ని తొలగించడంతో పాటు క్లైమాక్స్‌ని కూడా మార్చి విడుదల చేశారు. అసుర హననం పాటతో మూవీకి శుభం కార్డు వేసి పార్ట్ 2ని ప్రకటించారు. అయితే దీనిపై మూవీ లవర్స్, ఓటీటీ ఆడియన్స్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. థియేటర్లలో ఫెయిలైన ఈ చిత్రం ఓటీటీలో ఎలాంటి రిజల్ట్ సాధిస్తుందో చూడాలి.

# మమ్ముట్టికి ముద్దు పెట్టిన మోహన్ లాల్..



మలయాళ సీనియర్ హీరోలు మమ్ముట్టి, మోహన్ లాల్‌ల స్నేహబంధం ఎలాంటిదో సినీ అభిమానులకు చెప్పాల్సిన పనిలేదు. ఇటీవల మమ్ముట్టి ఆరోగ్యంపై వదంతులు వ్యాపించిన నేపథ్యంలో, మోహన్ లాల్ తాజాగా ఓ క్యూట్ ఫోటోను సోషల్ మీడియాలో పంచుకున్నారు. మమ్ముట్టి క్షేమంగా ఉన్నారని, త్వరలోనే షూటింగ్‌లో పాల్గొంటారని మాలీవుడ్ నటులు తెలిపారు. పృథ్వీరాజ్ సుకుమారన్, మంజు వారియర్, టోవినో థామస్ సైతం మమ్ముట్టికి స్వాగతం పలుకుతూ పోస్టులు పెట్టారు. దీంతో అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

బాక్సాఫీస్ దగ్గర నువ్వా నేనా అంటూ పోటీ పడే చాలా మంది స్టార్ హీరోలు, రియల్ లైఫ్ లో ఫ్రెండ్స్ గా కొనసాగుతుంటారు. అలాంటి వారిలో మమ్ముట్టి, మోహన్ లాల్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. మలయాళ చిత్ర పరిశ్రమలో గత కొన్ని దశాబ్దాలుగా అగ్ర హీరోలుగా రాణిస్తున్న వీరిద్దరి మధ్య మంచి సాన్నిహిత్యం ఉంది. ఇరువురు తమ స్నేహం బంధాన్ని సందర్భం వచ్చినప్పుడల్లా వెల్లడిస్తునే ఉంటారు. తాజాగా మమ్ముట్టిపై తనకున్న బాండింగ్ ని మోహన్‌లాల్ మరోసారి బయటపెట్టారు. ఏకంగా ఆయనకు ముద్దు పెడుతున్న ఫోటోని సోషల్ మీడియాలో షేర్ చేశారు. మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి ఆరోగ్యంపై ఇటీవల అనేక వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఆయన తీవ్ర అనారోగ్యానికి గురయ్యారనే వార్తలు రావడంతో అభిమానులు ఆందోళన చెందారు. అయితే ఆయన పూర్తిగా కోలుకున్నారని, షూటింగ్‌లో కూడా పాల్గొనడానికి రెడీ అయ్యారని కేరళ మీడియా పేర్కొంది. ఇదే విషయాన్ని పలువురు మాలీవుడ్ యాక్టర్స్ పరోక్షంగా స్పష్టం చేశారు. మోహన్ లాల్ సైతం తన బెస్ట్ ఫ్రెండ్ బాగానే ఉన్నారని తెలియజేస్తూ.. వారిద్దరికి సంబంధించిన ఓ ఫోటోను పేస్ బుక్ లో షేర్ చేశారు. అందులో మమ్ముట్టి బుగ్గనపై మోహన్ లాల్ ముద్దు పెడుతున్నారు. ఈ ఫోటోకి లవ్ సింబల్‌తో పాటు ఆనందంతో కౌగిలించుకున్నట్లు ఉన్నట్లు తెలిపేలా ఓ ఎమోజీని జోడించారు.

ఇది వీరిద్దరి మధ్య స్నేహబంధాన్ని తెలియజేస్తోందని నెటిజన్లు, అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. మమ్ముట్టి ఆరోగ్యంపై వార్తలు వచ్చిన తర్వాత, శబరిమలలో మోహన్‌లాల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందరికీ అటువంటి సమస్యలు వస్తుంటాయని, మమ్ముక్కా విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఫ్యాన్స్ కు ధైర్యం చెప్పారు. ఇప్పుడు తన స్నేహితుడు కోలుకున్నాడని పరోక్షంగా తెలిపారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,